ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 49
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
బుధవారం, 30-08-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
విలేకర్లు కావలెను
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

## బిఆర్ఎస్ జాబితాలో మార్పులు చేర్పులు తప్పవా!?

### ప్రకటించిన అభ్యర్థుల్లో ఆందోళన !!




**జయభేరి, హైదరాబాద్ ఆగష్టు 29:**
తొలి, మలి అని లేకుండా ఒకటే జాబితాలో ఏకంగా 115 మంది అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ వారిలో కొందరిని చివరి నిమిషంలో మార్చేస్తారా..? సుమారు 20 మందికి బీఫామ్ ఇవ్వడం కష్టమేనా..? ఆ స్థానాల్లో కొందరు కొత్త వ్యక్తులు, సిట్టింగ్‌లనే మళ్లీ అభ్యర్థులుగా ప్రకటిస్తారా..? మొత్తం 24 అసెంబ్లీ నియోజకవర్గాలపై కేసీఆర్ ప్రత్యేకంగా నిఘా పెట్టారా..? అంటే తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఇవన్నీ అక్షరాలా నిజమేనని తేలింది. ఇంతకీ ప్రచారం జరుగుతున్న ఆ నియోజకవర్గాలు ఏంటి..? మంత్రి కేటీఆర్ విదేశాల నుంచి వచ్చిన తర్వాత కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందా..? అసలేం జరుగుతోంది..?

ప్రతిపక్షాలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఊహకందని రీతిలో ఒకేసారి 115 మంది అభ్యర్థులను ప్రకటించి కేసీఆర్ వ్యూహాత్మకంగా అడుగులేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ ప్రకటన అలా వచ్చిందో లేదో పలు నియోజకవర్గాల్లో సిట్టింగ్‌లు, టికెట్ ఆశించిన ఆశావాహులు, కీలక.. ముఖ్యనేతలు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహానికి లోనవుతున్నారు. వీరిలో కొందరు సిట్టింగ్‌లు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పేయడానికి కూడా రంగం సిద్ధం చేసుకున్నారు. మరికొందరు సిట్టింగులు, ఆశావాహులు అభిమానులు, కార్యకర్తలు, అనుచరులతో సమావేశాల తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటించబోతున్నారు. 'బాబోయ్.. ఈయనకు ఎందుకు టికెట్ ఇచ్చారు..' అని అధిష్టానాన్నే ప్రశ్నిస్తున్నారు. ఇక ఎక్కడ చూసినా అధిష్టానంపై సొంత పార్టీ నేతలు తిరుగుబాటు చేస్తుండటం, రహస్య సమావేశాలు ఏర్పాటు చేస్తుండటం, కాంగ్రెస్, బీజేపీ వైపు పలువురు అడుగులేస్తుండటం లాంటివి జరుగుతున్నాయి. అయితే విశ్వసనీయవర్గాలు, బీఆర్ఎస్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు కేసీఆర్ ప్రకటించిన జాబితాలోని సుమారు 20 మంది అభ్యర్థులకు (20 బీఫామ్ కష్టమేనని తెలిసింది. ఎందుకంటే ఇప్పటికిప్పుడు టికెట్లు ఇవ్వమని చెప్పేస్తే పక్క చూపులు చూస్తారని.. తద్వారా క్యాడర్ దెబ్బతింటుందనే ఉద్దేశంతో ప్రస్తుతానికి ప్రకటించినప్పటికీ తర్వాత మార్పులు, చేర్పులు చేయాలనే కేసీఆర్ ఇలా చేశారట. చివరి నిమిషంలో టికెట్ ఇవ్వమని చెబితే.. అప్పటికప్పుడు తిరుగుబాటు చేసి వేరే పార్టీలో చేరినా పెద్దగా మైలేజీ ఉండదని, కొత్త గుర్తుపై కష్టమేనని బీఆర్ఎస్

మిగతా 2 లో



## కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించింది

**జయభేరి, ఢిల్లీ :**
సామాన్యుడికి గుడ్‌న్యూస్! మహిళలకు రాఖీ గిఫ్ట్! కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించింది. ఒక్కో సిలిండర్‌పై రూ.200 వరకు కత్తిరించింది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పరిధిలోని వారికి రూ.400 వరకు లబ్ధి చేకూరుతుందని తెలిపింది. ఇతరులకు రూ.200 వరకు ఆదా అవ్వనుంది. ప్రస్తుత తగ్గింపుతో కేంద్ర ప్రభుత్వానికి 2022, 23లో రూ.6100 కోట్లు, 2023, 24లో రూ.7680 కోట్ల భారం పడుతుందని అంచనా. 'రాఖీ పండుగ, ఓనమ్ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను రూ.200 తగ్గించింది. ఉజ్వల యోజన కింద రూ.200 అదనపు సిబ్సిడీని పొడగించింది. దాంతో 73 లక్షల మహిళలకు ప్రయోజనం కలగనుంది' అని కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖా మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. అంతేకాకుండా ఉజ్వల స్కీమ్ కింద మరో 75 లక్షల కొత్త కనెక్షన్లు ఇస్తామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించడానికి కొన్ని కారణాలు కనిపిస్తున్నాయి. త్వరలోనే ఐదు రాష్ట్రాల ఎన్నికల కోలాహలం మొదలవుతుంది. ఆరు నెలల్లో లోక్‌సభ ఎన్నికల షెడ్యూలు వస్తుంది. ద్రవ్యోల్బణం పెరుగుదల, ఆహార పదార్థాల ధరలు పెరగడంతో పేద,

మిగతా 2 లో

## నేనేం తప్పు చేశా.. నన్నెందుకు బలి చేశారు




2 లో



## తడి చెత్త నుంచి సేంద్రీయ ఎరువులు తయారు

3 లో

## వన్యమృగాలు ఎందుకు దారి తప్పుతున్నాయి



5 లో

## వినాయకచవితికి భాగ్యనగరం ముస్తాబు



**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 29 :**
హైదరాబాద్ లో వినాయక చవితి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి తలసాని ఆదేశించారు. వచ్చే నెల 19న గణేష్ చతుర్థి నిర్వహించాలని భాగ్యనగర్ ఉత్సవ సమితి సభ్యులు నిర్ణయించారు. హైదరాబాద్ లో గణేష్ చతుర్థి ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. సెప్టెంబర్ 19న వినాయక చవితి పండుగ నిర్వహించాలని సూచించింది. సెప్టెంబర్ 28న నిమజ్జనం ఉంటుందని స్పష్టం చేసింది. ఈ ఏడాది

మిగతా 2 లో



## దేశ నిర్మాణంలో భాగం అవుతా ఎలా అనేది కాలమే నిర్ణయిస్తుంది

### - ఢిల్లీలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు !

**జయభేరి, ఢిల్లీ**
దేశ నిర్మాణంలో భాగం అవుతానని అది ఎలా అనేది కాలమే నిర్ణయిస్తుందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన ఆయన జాతీయ రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 1980ల నుంచే టీడీపీ జాతీయ కూటమిల్లో భాగంగా ఉందని గుర్తు చేశారు. ఇండియా కూటమి ఎలా ముందుకు వెళ్తుందో చూడాల్సి ఉందన్నారు. ఇండియా కూటమికి లీడర్ లేకపోవడం బీజేపీ కి అనుకూల అంశమని.. ఇండియా కూటమికి నాయకత్వం ఎవరు వహిస్తారు అనేదానిపై

మిగతా 4 లో

## పరకాల లో పాగా వేసేందుకు వ్యూహం



**జయభేరి, వరంగల్, ఆగస్టు 29 :**
పరకాల నియోజకవర్గంలో పాగా వేసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్. ఈసారి ఇక్కడ పార్టీని గెలిపించి తన పంతం నెగ్గించుకోవాలని కసిగా ఉన్నారాయన. బీఆర్ఎస్ సిట్టింగ్ చల్లా ధర్మారెడ్డికి చెక్ పెట్టేందుకు కొత్త అభ్యర్థిని బరిలో దింపడానికి గ్రౌండ్ ప్రిపేర్ అయిపోయినట్టు తెలిసింది. స్థానికంగా పేరున్న డాక్టర్ కాళిప్రసాద్ బీజేపీకి దగ్గరయ్యారు. స్థానికుడైన కాళీప్రసాద్ వైద్యవృత్తితో నియోజకవర్గ ప్రజలకు చిర పరిచితుడే. పైగా సత్సంబంధాలు కూడా ఉన్నాయి. ఇది పార్టీకి ప్లస్ అవుతుందని భావిస్తున్నారట ఈటల. హుజురాబాద్ ఉప ఎన్నిక సమయంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఈటల ఓటమికోసం విశ్వప్రయత్నాలు చేశారనే ప్రచారం ఉంది. ఈసారి దీటైన అభ్యర్థిగా కాళీ ప్రసాద్‌ను రంగంలోకి దింపి రివెంజ్ తీర్చుకోవాలనుకుంటున్నారట ఈటల. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి

మిగతా 4 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

# మార్పులు చేర్పులు తప్పవా!?

భావిస్తోందట. ఇప్పటికిప్పుడు టికెట్ ఇవ్వమని పెద్ద సునామీని క్రియేట్ చేసుకోవడం కంటే.. ఎన్నికలు సమీపించాక ఆచితూచి నిర్ణయం ప్రకటిస్తే సరిపోతుందని బీఆర్ఎస్ అధిష్టానం ఫిక్స్ అయ్యిందట.

**కేటీఆర్ వచ్చాకే..!**

'ఈ జాబితాలోని 115 మంది అభ్యర్థులు ఫైనల్ కాదు.. ముున్ముందు మార్పులు, చేర్పులు కచ్చితంగా ఉంటాయి' అని అభ్యర్థుల జాబితా ప్రకటించిన రోజే కేసీఆర్ క్లియర్ కట్‌గా చెప్పేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. వాస్తవానికి కేసీఆర్ ప్రకటన చేసినప్పట్నుంచే టికెట్ దక్కించుకున్నా కొందరు ఎమ్మెల్యేల్లో గుబులు మొదలైంది. అయితే తాజా వచ్చిన ఈ సమాచారం ఆ ఎమ్మెల్యేల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయట. ఎప్పుడు ఎలాంటి ప్రకటన వస్తుందో.. చివరికి ఏం జరుగుతుందో..? అసలు పార్టీ తరఫున పోటీచేస్తానో లేదో..? అని టికెట్ దక్కించుకున్న నేతలు ఆలోచనలో పడ్డారట. కొందరైతే కేసీఆర్ ఇదేగానీ చేస్తే ప్రత్యామ్నాయంగా ఏం చేయాలనేదానిపై కాంగ్రెస్ పెద్దలతో టచ్‌లోకి కూడా వెళ్లినట్లుగా వార్తలు గుప్పుమంటున్నాయి. అయితే.. విదేశాల్లో ఉన్న మంత్రి కేటీఆర్ త్వరలోనే హైదరాబాద్ రానున్నారు. వాస్తవానికి చాలా మంది మార్చాలని కేటీఆర్ పట్టుబట్టినప్పటికీ కేసీఆర్ మాత్రం అవన్నీ పట్టించుకోలేదట. దీంతో ఆయన వచ్చాకే మార్పులు, చేర్పులు ఉంటాయని వార్తలు గుప్పుమంటున్నాయి. మరోవైపు.. తన మిత్రుల్లో కొందరు.. కావాల్సిన మరికొందరికి కేసీఆర్ టికెట్లు ఇవ్వలేదట. వారిలో కొందరి కేటీఆర్ వచ్చాక టికెట్ ప్రకటించే ఛాన్స్ ఉంది.

**ఈ స్థానాల్లోనే మార్పు..!**

ఎక్కడెక్కడ అయితే అసంతృప్తి, ఆందోళనలు ఎక్కువయ్యాయో ఆయా నియోజకవర్గాల్లో ఇప్పటికే కేసీఆర్ రహస్య సర్వే కూడా చేయించినట్లుగా భోగట్టా. ఆ సర్వేలు సిట్టింగ్‌లను, టికెట్ దక్కించుకున్న కొత్త వ్యక్తులను కలవరపాటుకు గురిచేస్తున్నాయట. కోదాడ, ఇల్లందు, నాగార్జున సాగర్, ఉప్పల్, అసిఫాబాద్, మహబూబాబాద్, బెల్లంపల్లి, మంథని, కొత్తగూడెం, వరంగల్ ఈస్ట్, మల్కాజిగిరి, కల్వకుర్తి, పెద్దపల్లి, రామగుండం, కంటోన్మెంట్, మానకొండూర్‌తో ఉమ్మడి ఖమ్మంలోని ఇంకొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులపై తీవ్ర వ్యతిరేకత వస్తోందట. సర్వే చేయించినప్పటికీ ఫలితం లేకపోయిందట. దీంతో ఈ స్థానాల్లో టికెట్లు దక్కించుకున్న నేతలు టెన్షన్ పడుతున్నారట. అయితే ఇప్పటికే ఆయా స్థానాల్లో ఎవరిని నియమిస్తే బాగుంటుందని కేటీఆర్ టీమ్ రంగంలోకి ప్రత్యామ్నాయ మార్గాలను చూస్తోందట. దీంతో టికెట్లు ఆశించిన, సిట్టింగుల్లో ఆశలు చిగురిస్తున్నాయట. ఫైనల్‌గా ఏం జరుగుతుందో.. ఎన్నెన్ని మార్పులు, చేర్పులు జరుగుతాయో..? అసలు ఇందులో నిజానిజాలెంతో తెలియాలంటే కేటీఆర్ వచ్చినంత వరకూ వేచి చూడాల్సిందే మరి.

# ధరను తగ్గించింది

మధ్యతరగతి ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారు. దాంతో మోదీ సర్కార్ ఈ చర్యలు తీసుకుంది. అంతేకాకుండా కొన్ని నెలలుగా రష్యా నుంచి అతి తక్కువ ధరకే క్రూడాయిల్ కొనుగోలు చేస్తోంది. మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 90100 డాలర్లు పలుకుతుండగా రష్యా నుంచి 70 డాలర్లకే దిగుమతి చేసుకుంటోంది. దీంతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు లాభాలు ఆర్జించాయి. ఇప్పుడు ఆ ప్రయోజనాన్ని ప్రజలకు బదిలీ చేస్తున్నారు. 2023 జులైలో రిటైల్ ఇన్‌ఫ్లేషన్ 7.44 శాతంగా నమోదైంది. 15 నెలల గరిష్ఠానికి చేరుకుంది. మరింత పెరిగితే ఇబ్బందులు తప్పవు. అందుకే గ్యాస్ సిలిండర్ ధర తగ్గిస్తే కొంత ఉపశమనం లభిస్తుందని మోదీ సర్కారు భావించింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేబినెట్ కమిటీ అతి త్వరలోనే గ్యాస్ సిలిండర్ల ధరను తగ్గించబోతోందని నేటి మధ్యాహ్నం వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి ఉజ్వల యోజనా (PMUY) పథకం లబ్ధిదారులకు ఈ ప్రయోజనం దక్కనుంది. ఇప్పటికే కేంద్రం ఎల్పీజీ సిలిండర్లపై రూ.200 రాయితీ ఇస్తోంది. ఇప్పుడు అదనంగా రూ.200 వరకు తగ్గించనుంది. దాంతో పీఎంయూవై లబ్ధిదారులు ఒక్కో సిలిండర్‌పై రూ.400 వరకు ఆదా చేసుకోవచ్చు. ఉజ్వలా పథకం లబ్ధిదారులకు ఏడాది పాటు రూ.200 వరకు సబ్సిడీ పొడగిస్తూ 2023 మార్చిలోనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గ్రామీణ ప్రజలు, పేదలకు ఎల్పీజీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో కేంద్రం 2016లో ప్రధాన మంత్రి ఉజ్వలా యోజనను ఆరంభించింది. ఎలాంటి డిపాజిట్లు లేకుండా వీరికి ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇచ్చింది. అర్హులైన లబ్ధిదారులకు ఒక్కో సిలిండర్‌పై సబ్సిడీని బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేస్తోంది. ఆగస్టు నెలారంభంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సవరించాయి. 19 కిలోల ఎల్పీజీ బండపై రూ.99.75 తగ్గించింది. దాంతో దిల్లీలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1680కి చేరుకుంది. అయితే 14.2 కిలోల గృహ అవసరాల సిలిండర్ ధరను మార్చి ఒకటి నుంచి తగ్గించలేదు. ప్రస్తుతం సబ్సిడీయేతర సిలిండర్ రూ.1100 నుంచి రూ.1120 వరకు ఉంటోంది. బహుశా సెప్టెంబర్ ఒకటి నుంచి డొమస్టిక్ సిలిండర్ల ధరలు తగ్గుతాయని అంచనా.

# వినాయకచవితికి భాగ్యనగరం ముస్తాబు

గణేష్ చతుర్థి ఏ రోజున జరుపుకోవాలనే సందేహం నెలకొంది. సెప్టెంబర్ 18వ తేదీన మధ్యాహ్నం చవితి మొదలై 19వ తేదీ మధ్యాహ్నం వరకు కొనసాగుతోంది. సూర్యోదయం తర్వాత వచ్చిన తిథినే పండుగ రోజుగా గుర్తిస్తామని భాగ్యనగర్ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. కాబట్టి 19వ తేదీన సంప్రదాయబద్ధంగా వినాయక చవితి నిర్వహించుకోవాలన్నారు. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో వినాయక చవితి ఏర్పాట్లు, మండపాల నిర్వహణపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులతో సమావేశం అయ్యారు. ప్రతీ ఏటా గణేశ్ ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ తో పాటు చుట్టుపక్కల 32,500 వరకు వినాయక మండపాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. వచ్చే నెల 19వ తేదీన వినాయక చవితి నవరాత్రులు ప్రారంభం అవుతాయని, 28న నిమజ్జనం జరిగేంత వరకు బందోబస్తు ఉంటుందన్నారు. బందోబస్తుకు తెలంగాణ పోలీసులతో పాటు అవసరమైతే ఇతర రాష్ట్రాల పోలీసుల సాయం తీసుకుంటామని మంత్రి తలసాని వెల్లడించారు.గత ఏడాది లాగే ఈసారి కూడా గణేష్ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. వినాయక వ్రత కథ పుస్తకంతో పూజా సామాగ్రిని భక్తులకు ఇస్తామన్నారు. గణేష్ మండపాలకు పోలీసు పర్మిషన్ తప్పనిసరి కాదన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇస్తే చాలన్నారు. గణేష్ ఉత్సవాల్లో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు పెట్టొద్దని సూచించారు. సుప్రీంకోర్టు ఫ్లెక్సీలను నిషేధించిందని గుర్తుచేశారు. గణేష్ ఉత్సవాల్లో ఈసారి కూడా రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను పెట్టవద్దన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పండుగ సజావుగా జరిగేందుకు కృషి చేయాలని కోరారు. గత తొమ్మిదేళ్లలో అన్ని మతాల పండుగలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందన్నారు. గణేష్ నిమజ్జనం కోసం తాత్కాలిక చెరువులను ఏర్పాటు చేస్తామన్నారు. వినాయక నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి ఒకేరోజు వస్తున్నాయన్న మంత్రి తలసాని, ఆరోజు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు.అయితే వినాయక చవితి పండగను సెప్టెంబర్ 18న నిర్వహించుకోవాలని తెలంగాణ విద్వత్సభ సూచిస్తోంది. సెప్టెంబర్ 18 నుంచే నవరాత్రులను ప్రారంభించాలని విద్వత్సభ తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం, అన్ని పీఠాలకు శాస్త్రబద్ధంగా నిర్ణయించిన పండగల జాబితాను విద్వత్సభ అందించింది. వినాయక చవితి పండగను సెప్టెంబర్ 18న ? లేదా సెప్టెంబర్ 19న నిర్వహించాలా? అనే అంశంపై ప్రజల్లో సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. వర్గల్ విద్యాసరస్వతి క్షేత్రంలో 100 మంది సిద్ధాంతుల సమక్షంలో జులై 22, 23న షష్ఠమ వార్షిక విద్వత్సమ్మేళనంలో చర్చించి వినాయక చవితి పండగ తేదీపై ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. అయితే వినాయక చవితి నిర్వహణ తేదీపై ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు.

# నేనేం తప్పు చేశా.. నన్నెందుకు బాలి చేశారు

## పార్టీ ఇచ్చే సమాచారం మేరకు త్వరలో భవిష్యత్ కార్యాచరణ -ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



**జయభేరి, హైదరాబాద్ :**


ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్ రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడారు. గత 23 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీకి సేవ చేసాను. నాకు ఇచ్చిన ప్రతీ బాధ్యతను బాధ్యతాయుతంగా పనిచేశాను. ఏ నియోజకవర్గంలో నాకు ఇంచార్జి బాధ్యతలు ఇస్తే అక్కడి వ్యక్తుల గెలుపుకు కృషి చేసామని అన్నారు. పార్టీ కోసం ఎంతో కష్టపడి గెలుపుకోసం పని చేశాను. 2009 తరువాత ఉద్యమ బాటలో ఎన్నో కేసులు నమోదు చేసుకున్నాను. ఎన్నో బందులకు పార్టీ పిలుపునిచ్చినా భయపడకుండా పనిచేశాను. తెలంగాణ వచ్చాక నాకు టికెట్ ఇస్తే అప్పుడు ఒడి పోయాను. సర్ నేను ఒడి పోయా ఏమి చేయమంటావు అంటే మళ్ళీ పనిచేసుకో అని కేసీఆర్ చెప్తే మరుసటి రోజు నుండి జనం లో ఉండి పనిచేశాను. 2019 మళ్ళీ టికెట్ ఇస్తే నలభై వేల పై చిలుకు ఓట్లతో గెలుపొందాను. నేను ఎమ్మెల్యే గా ఉండి జీ హెచ్ ఎం సి కార్పొరేటర్లను గెలిపించుకున్నా. కరోనా వల్ల కొద్దిగా 2 సంవత్సరాలు ప్రజలకు దూరమయ్యాను. ఒక ఎమ్మెల్యే గా ఉప్పల్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసాను. నాకు టికెట్ రాకపోతే వేరే పార్టీ వాళ్ళు కూడా వచ్చి పరామర్శించారు. టికెట్ వేరే వాళ్లకు ఇచ్చారు.అతను ఏ రోజు బి ఆర్ ఎస్ జెండా మోసాడా. ఇప్పుడు టికెట్ ఇచ్చిన అభ్యర్థి పార్టీలో జైన్ అయిన తరువాత ఏ రోజు పార్టీ కోసం పని చేయలేదు. తన సొంత పనులకు పనిచేశాడు. ప్రతీ ఫ్లెక్సీ లో కాంగ్రెస్ నాయకుల ఫోటో పెట్టు కుంటూ ఇప్పుడు టికెట్ ఇచ్చిన అభ్యర్థి తిరుగుతున్నాడు. అతను కాంగ్రెస్ నాయకుడా.బి ఆర్ ఎస్ నాయకుడా అని ప్రశ్నించారు. మొత్తం 29 నియోజకవర్గాల్లో ఏ ఒక్క అభ్యర్థిని తీయకుండా నా ఒక్కని టికెట్ ఎందుకు తీసి వేశారు. నాపై ఏమైనా కబ్జాలు ఉన్నాయా,ఎందుకు తీసి వేశారు.

ఎందుకు తీసి వేశారు నాకు చెప్పలేదు. ఎందుకు నన్ను పిలిచి అడగలేదు. ఒక ఉద్యమ కారుణ్ణి అయినందు వల్ల నాకు టికెట్ ఇవ్వలేదా. ఇంకా నాకు ఎమ్మెల్యే పదవి ఉంది.నేను ఏ మొఖం పెట్టుకొని ప్రజలలోకి వెళ్ళాలి. నన్ను ఎందుకు తీసివేశారు.చెప్పాలి. ఎన్నో సీనియర్ సిటీజన్స్ బిల్డింగ్ లు కట్టాను. వాళ్ళు అందరూ వచ్చి తమ్ముడు నీకు ఎందుకు టికెట్ ఇవ్వలేదు.అని అడుగుతే నాకు ముఖం లేదు. ఉద్యమకాలంలో పార్టీ కోసం కష్ట పడ్డ నాయకులను వెతికి మరీ దళిత బంధు ఇచ్చాను. నన్ను గెలుపు కోసం ప్రయత్నం చేసుకో అని పార్టీ చెపితే ,నేను 30 రోజులు పాదయాత్ర చేసాను.ఎక్కడ ప్రజలు నన్ను వ్యతిరేకించలేదు. మొత్తం 10 డివిజన్లు తిరిగాను. ఇన్ని చేసినా నన్ను పార్టీ గుర్తించక పోవడం బాధాకరం. నా కార్యకర్తలు,నా కుటుంబ సభ్యులు ధర్నాలు చేద్దామన్నా నేను వద్దు అని ఆపాను. ఉరి దీసే ముందు లాస్ట్ కోరిక అడుగు తయారు. కానీ నన్ను నా లాస్ట్ కోరిక అడగలేదు అధిష్టానం.దానికి బాధ అనిపిస్తుంది. తప్పు చేసిన వాళ్లకు టికెట్ ఇస్తారా. ఇంకా అభ్యర్థుల మార్పు చేర్పులు ఉంటాయి అన్నారు.ఇంకా సంయమనం పాటిద్దాం నేను నా కార్యకర్తలకు ఏమి చెప్పాలి. ఇంకా వారం పది రోజులు అగుదాం. నాకు పార్టీ ఏమి కార్యాచరణ ఇస్తుంది.చూసి దాని తరువాత నిర్ణయం తీసుకుందాం. నేను ప్రజల కోసం పని చేస్తా ప్రజలలోనే ఉంటా..నేను ఏది చేసినా ప్రజల కోసం చేస్తా.ఉన్న మూడు నెలలు ప్రజలకు రావాల్సిన లబ్ధి చేకూరుస్తా..వారం పది రోజులు అగుతా.తరువాత కార్యకర్తలతో సమావేశం అయి నిర్ణయం తీసుకుంటానని అన్నారు.

# భారతీయుల ప్రాథమిక హక్కులను లాగేస్తున్న ఆర్టికల్ 35A : సుప్రీంకోర్టు

**జయభేరి, న్యూఢిల్లీ ఆగష్టు 29**

రాజ్యాంగంలోని ఆర్టికల్ 35A జమ్ముకశ్మీర్లో నివాసం ఉండని పౌరుల ప్రాథమిక హక్కులను లాగేసుకుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఆర్టికల్ 35A జమ్ము కశ్మీర్లో నివసించని ప్రజలకు కొన్ని కీలక రాజ్యాంగ హక్కులను లేకుండా చేసిందని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని సమాన అవకాశాలు, ఉద్యోగాలు, భూమి కొనుగోలు హక్కులను ఈ ఆర్టికల్ పౌరుల నుంచి దూరం చేసిందని పేర్కొన్నారు.ఈ ఆర్టికల్ జమ్ముకశ్మీర్ పౌరులకు ప్రత్యేక హక్కులు కల్పించడం వల్ల రాష్ట్రేతరులు ఆ హక్కులను కోల్పోయారని కోర్టు పేర్కొంది. ఆర్టికల్ 370ని రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై 11వ రోజు విచారణ సందర్భంగా సీజేఐ చంద్రచూడ్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర




ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశం కల్పించే 16(1), దేశంలో ఎక్కడైనా నివసించే, స్థిరపడే హక్కును కల్పించే ఆర్టికల్ 19(1)(e), ఆస్తి కొనుగోలు, వృత్తి వ్యాపారం చేయగల స్వేచ్ఛ 9(1)(f) లాంటి మూడు ప్రాథమిక హక్కులను 35A అధికరణ హరించిందని జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు.కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. జమ్ముకశ్మీర్లోని శాస్వత నివాసితులు, ఇతర నివాసితుల మధ్య మాత్రమే కాకుండా దేశంలోని ఇతర పౌరుల మధ్య కూడా ఆర్టికల్ 35A వ్యత్యాసాన్ని సృష్టించిందని తెలిపారు. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను రద్దు చేయడం ద్వారా దేశం మొత్తాన్ని ఏకరీతిన ఉంచిందని పేర్కొన్నారు. ఆర్టికల్ 370ని తొలగించక ముందు భారత రాజ్యాంగంలో చేసిన ఏ సవరణ కూడా జమ్ముకశ్మీర్‌కు వర్తించేది కాదన్నారు. కాగా, ఆర్టికల్ 370తోపాటు ఆర్టికల్ 35Aను కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్టులో రద్దు చేసింది.

# అదనపు తరగతి గదుల నిర్మాణాలకు చర్యలు

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 29**

బంజారాహిల్స్ ఎన్ బి టి నగర్ లో ప్రభుత్వ హై స్కూల్ కు ఆనుకొని ఉన్న ప్రభుత్వానికి సంబంధించిన ఖాళీ స్థలంలో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ ను కోరారు. మంగళవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ తో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఖాళీ స్థలం ను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... హై స్కూల్ పక్కన ఉన్న ఖాళీ స్థలం అన్యాక్రాంతం చేసేందుకు కొందరు ప్రయత్నం చేశారని, దాన్ని అడ్డుకోవడం జరిగిందని మేయర్ తెలిపారు. అట్టి ప్రభు



త్వ భూమిలో పాఠశాల అదనపు గదుల నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయించినట్లు ప్రభుత్వ స్థలాన్ని విద్యా శాఖకు కేటాయించిన తర్వాత పాఠశాల అదనపు గదుల భవన నిర్మాణం కొరకు రాజ్యసభ సభ్యులు కె.కేశవరావు రూ.2 కోట్ల రూపాయలు ఇచ్చుటకు అంగీకరించారని అందుకు అంచనాలు తయారు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా మేయర్ జిల్లా కలెక్టర్ తో కలిసి తరగతులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఖాళీ స్థలంలో ముళ్ళ పొదలు పిచ్చి మొక్కలు ఉండడం వలన క్రిమి కీటకాల, విష పురుగులు రావడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు మేయర్, కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ డీఈఓ కు, విద్యాశాఖ మౌలిక సదుపాయాల శాఖ ఇంజనీర్ ను ఆదేశిస్తూ వెంటనే అంచనాలు తయారు చేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు.


# మైనంపల్లికి దారి దొరికినట్లేనా..

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో పొలిటికల్ హీట్ పెంచింది బీఆర్ఎస్ పార్టీ. ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయకముందే 115 అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ.. ఈ వారంలో మిగిలిన నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు(కేసీఆర్) అభ్యర్థులను ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే, బీఆర్ఎస్ తొలి జాబితా విడుదలకు ముందే తన కుమారుడికి సైతం టికెట్ కేటాయించాల్సిందే.. లేకుంటే తానేంటో చూపిస్తానన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుపై ఓ నిర్ణయం తీసుకునేందుకు రెడీ అవుతున్నట్లుగా తెలుస్తోంది. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కుమారుడు మైనంపల్లి రోహిత్‌కు టికెట్ నిరాకరించడంతో ఆర్థిక మంత్రి టి.హరీశ్‌రావుపై రాజకీయంగా దుమారం రేపిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానంలో సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్లు బీఆర్ఎస్ వర్గాల్లో ఊహాగానాలు సాగుతున్నాయి.



హనుమంతరావు స్థానంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేరును బీఆర్ఎస్ బాస్ పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో సోమవారం ఇక్కడ హరీశ్‌రావుతో రాజు భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. జనగాం, నర్సాపూర్, నాంపల్లి, గోషామహల్ అభ్యర్థుల ప్రకటనను సీఎం కేసీఆర్ పెండింగ్‌లో ఉంచారు. ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి స్థానంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, టీఎస్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకిటి సునీత లక్ష్మారెడ్డిల స్థానంలో రైతుబంధు సమితి చైర్మన్, జనగాంకు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని చంద్రశేఖర్‌రావు ఖరారు చేసినట్లు పార్టీ వర్గాల సమాచారం. గోషామహల్, నాంపల్లి నియోజకవర్గాలకు చంద్రశేఖర్ రావు వరుసగా నంద్ కిషోర్ వ్యాస్ బిలాల్, మునుకుట్ల ఆనంద్ గౌడ్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు సమాచారం. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. కిషోర్ గౌడ్ 2018లో ఓడిపోయారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖ మంత్రి కేటీ రామారావు ఆగస్టు 20 నుంచి అమెరికా పర్యటనలో ఉన్నారు. సెప్టెంబర్ 1 నాటికి నగరానికి తిరిగి వస్తారని సమాచారం. కేటీఆర్ తిరిగి వచ్చిన తర్వాత మిగిలిన నలుగురు అభ్యర్థుల పేర్లను విడుదల చేస్తారు. యాదగిరిరెడ్డి, మదన్‌రెడ్డిలను పక్కన పెడితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య తొమ్మిదికి చేరుతుంది. హనుమంతరావును కూడా తొలగిస్తే ఆ సంఖ్య 10కి చేరుతుంది. ఆగస్టు 21న ప్రకటించిన అభ్యర్థుల జాబితా నుంచి ఏడుగురు ఎమ్మెల్యేలు గల్లంతయ్యారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కామారెడ్డి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ల పేర్లు తొలిజాబితాలో లేకపోయినా పార్టీ అధిష్టానం మాత్రం వారిని పక్కన పెట్టినట్లుగా భావించడం లేదు. విద్యాసాగర్ రావు అనారోగ్యాన్ని ఉదహరించారు. తన కుమారుడు కె. సంజయ్‌ను అభ్యర్థించాలని పార్టీని కోరారు. చంద్రశేఖర్ రావు గజ్వేల్‌తో పాటు రెండో స్థానంలో పోటీ చేసేందుకు గోవర్ధన్ కామారెడ్డికి దూరంగా ఉన్నారు.



# డ్రగ్స్ కేసులో వరలక్ష్మి శరత్ కుమార్‌కు NIA నోటీసులు

కేరళ రాష్ట్రంలోని విలన్జియం సమీపంలో డ్రగ్స్ పట్టుబడ్డ సమయంలో ఆ కేసులో కీలక నిందితులుగా ఉన్న ఆదిలింగం పైన ఇన్వెస్టిగేషన్ కొనసాగుతుంది... డ్రగ్స్ తో సంబంధం కలిగి ఉన్న ఆది లింగం కి ఇప్పటికే nia అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. సినీనటి వరలక్ష్మికి పీఏగా పనిచేసిన ఆదిలింగం డ్రగ్స్ కేసులో ఇరుకోవడంతో డ్రగ్స్ కి వరలక్ష్మి శరత్ కుమార్ కి ఏమైనా సంబంధాల ఉన్నాయా అన్న కోణంలో nia అధికారులు విచారణ చేయనున్నారు. తమిళ సూపర్ స్టార్ శరత్ కుమార్ గారాలపట్టి వరలక్ష్మీ శరత్ కుమార్ కు కేరళ ఎన్ఐఏ అధికారులు నోటీసులు ఇవ్వడం ఇండస్ట్రీలో సంచలనంగా మారింది.. కేరళలో పట్టుబడ్డ డ్రగ్స్ కేసులో వరలక్ష్మి శరత్ కుమార్ కి ఎన్ ఐ అధికారులు నోటీసులు ఇచ్చారు.. కేరళ రాష్ట్రంలోని విలన్జియం సమీపంలో డ్రగ్స్ పట్టుబడ్డ సమయంలో ఆ కేసులో కీలక నిందితులుగా ఉన్న ఆదిలింగం పైన ఇన్వెస్టిగేషన్ కొనసాగుతుంది. డ్రగ్స్ తో సంబంధం కలిగి ఉన్న ఆది లింగం కి ఇప్పటికే nia అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. సినీనటి వరలక్ష్మికి పీఏగా పనిచేసిన ఆదిలింగం డ్రగ్స్ కేసులో ఇరుకోవడంతో డ్రగ్స్ కి వరలక్ష్మి శరత్ కుమార్ కి ఏమైనా సంబంధాల ఉన్నాయా అన్న కోణంలో nia అధికారులు విచారణ చేయనున్నారు. సినీనటి వరలక్ష్మికి పిఏగా పనిచేసిన అది లింగం గతంలో అనేకసార్లు ఆమెకి డ్రగ్స్ ఇచ్చినట్టుగా nia అనుమానిస్తుంది .. డ్రగ్స్ అమ్మిన ద్వారా వచ్చిన డబ్బును సినీ పరిశ్రమలో పెట్టుబడులు పెట్టినట్టుగా nia గుర్తించింది.. ఆయనకు సంబంధించిన అనేక విషయాలపై పూర్తిస్థాయిలో సమాచారం రాబట్టడం కోసమే అధికారులు వరలక్ష్మి శరత్ కుమార్ కి నోటీసులు జారీ చేశారు.



# భూమిపై పుట్టిన గ్రహాంతరవాసి..!

ఈ శిశువు అరుదైన వ్యాధితో బాధపడుతుందని వైద్యులు తెలిపారు. అందుకే ఇతర శిశువులతో పోలిస్తే ఈ చిన్నారి భిన్నంగా కనిపిస్తుంది. ఈ పాప అరుదైన జన్యుపరమైన వ్యాధితో జన్మించింది. ఈ పాపకు హార్లెక్విన్ ఇఛ్థియోసిస్ అనే జన్యుపరమైన వ్యాధి ఉంది. ఈ వ్యాధి ప్రభావం చర్మంపై కనిపిస్తుంది. అతని శరీరమంతా పగుళ్లు కనిపిస్తున్నాయి. ఈ పాప వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమైంది.తల్లి కావడం అనేది ప్రతి స్త్రీ జీవితానికి ఓ కొత్త జన్మగా భావిస్తారు. ప్రతి తల్లికి తన బిడ్డ ప్రత్యేకమైనది. తల్లి తన కడుపులో ఉన్న బిడ్డను తొమ్మిది నెలల పాటు మోస్తుంది. పురిటి నొప్పులు భరిస్తూ ఆ బిడ్డకు జన్మనిస్తుంది. ప్రతి తల్లికి తన బిడ్డ అమూల్యమైన బహుమతి. ఆ బిడ్డ ఎలా ఉన్న కూడా తల్లికి ప్రాణమే. ప్రతి దుఃఖం, ప్రమాదం నుండి బిడ్డను సురక్షితంగా కాపాడుకుంటుంది. బిడ్డ క్షేమం కోసం తల్లి తన శాయశక్తులా ప్రయత్నిస్తుంది. పిల్లలకు ఏ చిన్న అనారోగ్యం కలిగినా ఆ తల్లి తల్లడిల్లిపోతుంది. అయితే, కొంతమంది పిల్లలు అరుదైన వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ వ్యాధులలో కొన్ని వైద్యులు కూడా నయం చేయలేనివి ఉంటాయి. అలాంటి ఘటనే ఒకటి వెలుగులోకి వచ్చింది. అరుదైన వ్యాధితో ఓ పాప పుట్టింది. ప్రస్తుతం ఈ పాప వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వైరల్ వీడియోలో కనిపిస్తున్న పాప చర్మం పూర్తిగా తెల్లగా ఎలియన్ మాదిరిగా కనిపిస్తుంది. దీనితో పాటు శిశువు చర్మంపై పగుళ్లు కనిపిస్తున్నాయి. ఈ పాపను చూసి డాక్టర్‌తో పాటుగా తల్లిదండ్రులు కూడా షాక్ అయ్యారు.



# వైసీపీలోకి సూపర్ స్టార్ ఎంట్రీ?

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారట. ఇప్పుడీ విషయం సినిమా సర్కిల్స్ హాట్ టాపిక్‌గా మారిందట. సినీ పరిశ్రమ తనకిచ్చిన స్టార్ డమ్‌తో ప్రజలకేదో చేయాలనే ఆలోచనలో ఉన్న మహేష్ బాబు, రాజకీయాల ద్వారా అయితే సమాజంలో మరింత మంచి చేయవచ్చని భావిస్తున్నారట. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులతోనూ చర్చించగా, గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు సమాచారం. అంతే కాకుండా మహేష్ బాబు సొంత బాబాయి ఆదిశేషగిరిరావు వైసీపీలో కీలక నేతగా కొనసాగుతున్నారు. వైసీపీలోకి చేరేందుకు సిద్ధమైన మహేష్‌బాబు అందుకు ముహూర్తాన్నీ నిర్ణయించుకున్నారట. సెప్టెంబర్ 2వ తేదీన వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించబోతున్న విషయం తెలిసిందే. అదే రోజున సీఎం జగన్ సమక్షంలో వైసీపీ కండువా కప్పుకోనున్నట్లు సమాచారం. అలాగే పార్లమెంటు ఎన్నికల్లోనా లేక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలా, ఎక్కడి నుంచి బరిలోకి దిగాలనేది సీఎం జగన్ సూచనల మేరకు నిర్ణయం తీసుకోనున్నారని సినీ, పొలిటికల్ సర్కిళ్లలో విస్తృత చర్చలు జరుగుతున్నాయి.

# తడి చెత్త నుంచి సేంద్రీయ ఎరువులు తయారు

**జయభేరి, మేడిపల్లి :**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సమీకృత వ్యర్థాల శుద్ధీకరణ పార్క్ ను మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ ఇస్లావత్ నమ్య, ITC ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ వైస్ శివశంకర్ బందోపాధ్యాయ కలిసి సందర్శించారు. నగర పరిధిలో ప్రజలందరి సహకారంతో తడి, పొడి చెత్తను 100 శాతం వేరు వేరుగా సేకరించడంతో పాటు సేకరించిన తడి చెత్త నుంచి సేంద్రీయ ఎరువును తయారు చేస్తున్నామన్నారు. సమీకృత వ్యర్థాల శుద్ధీకరణ పార్క్ (డంపింగ్ యార్డ్) నందు రూ.54.00 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ట్రెడెడ్ & బ్రిక్కెడ్ మిషన్ పనితీరును వివరించారు. భవిష్యత్తులో బయోగ్యాస్‌ను కూడా పీర్జాదిగూడ డంపింగ్ యార్డులో ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పొడిచెత్తను రీసైక్లింగ్ చేయడం జరుగుతుందన్నారు. చెత్తను ఆదాయ వనరుగా మార్చాలనే ఉద్దేశ్యంతో ITC WOW (వెల్త్ అవుట్ అఫ్ వేస్ట్) అనే కార్యక్రమానికి చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించడంతో ప్రజలు స్వచ్ఛందంగా తడి చెత్త , పొడి చెత్త, హానికారక చెత్తను ఇంటి నుండే వేరుచేసి అందిస్తుండటం సంతోషంగా ఉందన్నారు.





తడి చెత్తను ఎరువులుగాను, బయోగ్యాస్ గా మార్చడం అదేవిధంగా పొడి చెత్త అనగా పేపర్, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వేస్ట్, ఇనుము, మొదలైనవి 15 రకాల పొడి చెత్త రీసైక్లింగ్ చేయడానికి అనువైన వస్తువుల కోసం DRCC సెంటర్ ఏర్పాటు చేసామన్నారు. నగర పరిధిలో రోజుకు సుమారు 43 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని జనాభా పెరుగుదల, భవిషత్తు అవసరాల దృశ్యా 100 టన్నులకు చెత్త నిర్వహణ చేసేందుకు గాను అవసరమైన షెడ్, కన్వేనర్ బెల్ట్, ఆటోమెటక్ బైలింగ్ మెషిన్ మొదలైన పరికరాలను సమకూర్చుకోవలసి ఉన్నందున అందుకు ITC సంస్థ వారు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడం తో వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. స్వచ్ఛ పీర్జాదిగూడ నగరంగా నిర్మాణంలో తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం చేస్తూ పాలక మండలి కృషిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో SN ఉమాకాంత్ చీఫ్ మేనేజర్, CSR, ITC, సత్య శ్రీనివాస్ డిప్యూటీ మేనేజర్, ఐటీసీ, సుధా పోలేని ప్రాజెక్ట్ మేనేజర్, DVVN మూర్తి వావ్ ప్రాజెక్ట్, చెట్టి రాజు ఎర్త్‌బాక్స్, RO శ్రీనివాస్ రెడ్డి, ఎన్విరార్నమెంట్ ఇంజనీర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన వాళ్లను ఆదర్శంగా తీసుకోవాలే

**జయభేరి, మేడిపల్లి :**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ అంకుశాపూర్ గ్రామం ACE ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల ప్రభుత్వ సహకారంతో మేడ్చల్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మేజర్ జాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర స్థానిక సంస్థల అధ్యక్షులు, రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు ఆసుదర్శన్ రెడ్డి విచ్చేసి క్రీడల్లో గెలుపొందిన వారికి వారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారతదేశం చరిత్రలో ఈరోజు మర్చిపోలేని రోజు అని మేజర్ జాన్ చంద్ జయంతి నీ జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటామని, జిల్లా కార్యక్రమాన్ని ఘట్కేసర్ లో నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి క్రీడాకారుడు మన రాష్ట్ర పేరుని మన దేశ పేరుని నిలబెట్టిన వాళ్ళు మన రాష్ట్రంలో ఉండడం గర్వకారణమని. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని. యువత ఈ రోజుల్లో అసాంఘిక కార్యక్రమాలకి మత్తు పదార్థాలకు, మద్యానికి బానిసలైతూ జీవితాలని కోల్పోతున్నారని. క్రీడలతో అనేక ఉపయోగాలు ఉన్నాయని. సచిన్ టెండుల్కర్ పదో తరగతి పాస్ కాకున్నా క్రికెట్ లో చరిత్ర సృష్టించారని సచిన్ అంటే క్రికెట్ క్రికెట్ అంటే సచిన్ అనే విధంగా ఎదిగాడని, ఈ మధ్యకాలంలో ఎదిగిన సాధారణ ఆటో డ్రైవర్ కొడుకు, ఫోటోగ్రాఫర్ మహమ్మద్ సిరాజ్, మాలోత్ పూర్ణ, పడమటి అన్విత రెడ్డి, వీరంతా చరిత్ర సృష్టించారని మీరు కూడా వాళ్ళని ఆదర్శంగా తీసుకోవాలని. పెద్దవారు చెప్పిన మాటలు వినాలని వాస్తవాలు తెలుసుకోవాలని సమయాన్ని వృధా చేయకుండా చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని పుట్టుక ఎవరికీ తెలియకుండా పుట్టిన చచ్చేలోపు ఒక చరిత్ర సృష్టించి చావాలని మనకంటూ ఒక పేజీ రాసుకొని పోవాలని మీడియా ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ విజయ రావు, బలరాం, జిల్లా స్పోర్ట్స్ అండ్ అథారిటీ అధికారి, ప్రిన్సిపల్ బి ఎల్ రాజు, (పి ఓ) బి .మల్లేశం, (హెచ్ ఓ డి) బాల శేఖర్, క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కేసీఆర్ ప్రభుత్వం ఫెయిల్

- **దళిత బంధు పేరుమీద 30% కమిషన్**
- **అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి దళిత బంధు అందించాలని డిమాండ్**
- **వాపుని చూసి బలుపు అనుకోవద్దు**
- **ఓటుకు 20వేల, 40వేలు ఇచ్చిన గెలిచే ప్రసక్తి లేదు**
- **ఐదు సంవత్సరాలుగా గుర్తుకురాని అభివృద్ధి ఇప్పుడు గుర్తుకొస్తున్నానని ఆగ్రహం**
- **నియోజకవర్గంలో జరుగుతున్న సొంత నిధుల పనులుల అవినీతి సొమ్ము**

**జయభేరి, ఘట్కేసర్ :**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల రెవెన్యూ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర పిలుపు మేరకు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కప్పర గళ్ళ కరుణాకర్ ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు, మూడు ఎకరాల భూమి ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర స్థానిక సంస్థల అధ్యక్షులు రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, దళిత ముఖ్యమంత్రి ఇలా అనేక రకాలుగా హామీలు ఇచ్చి వాళ్ళను మోసం చేశారని, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అనేక రకాల హామీలు ఇచ్చారని వాటిని నెరవేర్చాలని మంగళవారం ధర్నా నిర్వహించామని. స్థానిక ఎమ్మెల్యే మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గంలో కొంతమంది ఏజెంట్లను పెట్టుకొని అప్లికేషన్లు తీసుకొని దళితులను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత 9 సంవత్సరాలలో ఎస్సీ కార్పొరేషన్ నిధులు బీసీ కార్పొరేషన్ అనేక కార్పొరేషన్, కేంద్రం నిధులులని మరలిస్తూ కళ్యాణ లక్ష్మికి, ఎస్సీ కార్పొరేషన్ నిధులు మరలించారని ఓట్ల కోసమే ఇవన్నీ చేస్తున్నారని. మేడ్చల్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మంత్రి మల్లారెడ్డి జోకర్ మాటలు మాట్లాడి అందర్నీ మభ్య పెట్టి ప్రయత్నం చేస్తున్నారని. ఏడు మున్సిపాలిటీలు, మూడు కార్పొరేషన్లు, ఐదు మండలాలు దాదాపు లక్షకు పైగా దళితులు ఉన్నారని, వారిపై ప్రేమ అభిమానం సోయి ఉంటే అందరికీ అదే విధంగా చూడాలని, నీ దగ్గర పని చేసే వాళ్లకు మీ ఏజెంట్లకు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వై మంత్రి వై ఎవరికి న్యాయం చేయలేదని ఐదు సంవత్సరాలుగా గుర్తుకురాని అభివృద్ధి మూడు నెలల ముందు గుర్తుకు రావడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో మల్లారెడ్డి సిసి రోడ్డు, గుళ్ళు గోపురాలు, షెడ్లు, ఇవన్నీ అవినీతి సొమ్ముతోనే చేస్తున్నారని ప్రజలన్నీ గమనిస్తూ ఉన్నారని మీరు ఓటుకు 20వేల, 40వేలు ఇచ్చిన గెలిచే ప్రసక్తి లేదని మీ దగ్గర డబ్బు బలగం ప్రభుత్వం పోలీస్ మీ దగ్గర ఉన్నారని విర్రవీగుతూ పనిచేస్తున్నారని, వాపుని చూసి బలుపు అనుకోవద్దని, మీ బలుపును అంచగొట్టే దినాలు ముందునే ఉన్నాయని నెల రోజుల్లో అర్హులైన దళితునికి అదే విధంగా చూడాలని లేదంటే ధర్నాని ఇంకా ఉధృతం చేస్తామని వారికోసం నిరసన దీక్షలు కాదు అమర నిరాహార దీక్షలు కూడా సిద్ధమేనని మీడియా ద్వారా తెలియజేశారు.



# ఆశా కార్యకర్తలకు ఫిక్స్ డ్ వేతనం 18 వేలు ఇవ్వాలి

**జయభేరి, కరీంనగర్ :**
సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే మంత్రి గంగుల కమలాకర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుడికందుల సత్యం మాట్లాడుతూ... ఆశా కార్యకర్తలకు నెలవారీగా ఫిక్స్డ్ వేతనం 18000/ ఇవ్వాలని, ఆశా కార్యకర్తలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని అన్నారు. కరోనా కష్టకాలంలో పనిచేసిన ఆశాలకు పారితోషకం 16 నెలలుగా బకాయిలు ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని అన్నారు. గ్రామాలలో ఏ కొత్త సర్వే వచ్చిన ఆశా కార్యకర్తల పైన పని భారం పెంచుతూ శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా ఫిక్స్డ్ వేతనం చెల్లించకుండా ఆశలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామపంచాయతీలలో, phc లలో, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పనిభారం మోపుతూ వేధిస్తున్నారని అన్నారు. గృహలక్ష్మికి ఆశా కార్యకర్తల దరఖాస్తులు తీసుకోవడం లేదని, టీ.బీ స్కూటమ్ డబ్బాలను ఆశా కార్యకర్తలచే మోయిస్తున్నారని, ఎక్కడ లేని విధంగా కరీంనగర్ జిల్లాలో రక్త నమూనా పరీక్షలను పైపు ద్వారా నోటితో పీల్చుతూ పరీక్షలు చేయాలని జిల్లా ఉన్నత అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డెలివరీ రేటు పెంచాలని టార్గెట్లు విధిస్తున్నారని, మంత్రి గంగలో కమలాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆశ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, గృహలక్ష్మి పథకానికి ఆశా కార్యకర్తలు అర్హులేనని, వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని మంత్రి గంగుల కమలాకర్ హామీ ఇచ్చారు. ఆశ కార్యకర్తల డిమాండ్లను పరిష్కరించకుంటే రానున్న రోజులలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రంగనవేని శారద, రూరల్ పి.హెచ్.సి కార్యదర్శి భీమారపు శోభ, ఆశా కార్యకర్తలు అనిత, శ్రీలత, తులసి, పి.సరోజ, మల్లికా, సత్యలక్ష్మి, రాజేశ్వరి, రాజమణి, పద్మ, జీ.రమ సత్యలక్ష్మి, రజిత, కల్పన, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







# విద్యుత్ అమరుల స్ఫూర్తితో ఐక్యంగా పోరాడాలి

## సీపీఎం మండల కార్యదర్శి ఎన్ సబిత

**జయభేరి, ఘట్ కేసర్ :**
విద్యుత్ అమరవీరుల నెత్తుటి మరకల సాక్షిగా నేడు రైతాంగానికి ఉచిత కరెంట్ అందుతుందని సీపీఎం మండల కార్యదర్శి ఎన్ సబిత అన్నారు. మంగళవారం పోచారం మున్సిపాలిటీ అన్నొజిగూడ రాజీవ్ గృహకల్ప లో సీపీఎం ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల 23వ వర్ధంతి సభ నిర్వహించారు. విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...నాటి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు చేతుల్లో కీలుబొమ్మగా ఉంటూ ప్రజలపై చంద్రబాబు ప్రభుత్వం విపరీతమైన కరెంటు చార్జీలు పెంచిందన్నారు. పెంచిన కరెంటు బిల్లులు మేము చెల్లించమని అసెంబ్లీ ముందుకు వచ్చిన ప్రజలపై బషీర్ బాగ్ లో పేదలపై ప్రజలపై చంద్రబాబు ప్రభుత్వం పోలీస్ కాల్పులు జరిపిందన్నారు. ఆ కాల్పుల్లో సిపిఎం కార్యకర్తలు విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి నెలకొరిగారని చెప్పారు. సీపీఎం పార్టీ జోహార్లు అర్పిస్తుందన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా అధిక చార్జీలు తగ్గించాలని ఆనాడు కమ్యూనిస్టు పార్టీలో నాయకత్వంలో ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలంతా తిరుగుబాటు చేసి కరెంటు చార్జీలు తగ్గించాలని దశల వారి పోరాటాలు చేశారని లక్షలాది మందితో హైదరాబాద్ తరలివచ్చిన ప్రజలపై నాటి చంద్రబాబు ప్రభుత్వం కర్కశంగా సాగించిన నిర్బంధ కాలపుల్లో గుండుకు గుండెలను చూపి ముగ్గురు అమరులైనారని చెప్పారు. ఈనాటి కేంద్ర ప్రభుత్వం కూడా తెచ్చిన విద్యుత్ సంస్కరణలను కూడా రద్దు చేయాలన్నారు. నేటికీ 23 సంవత్సరాలు అవుతున్న విద్యుత్ అమరవీరులను ఉమ్మడి రాష్ట్ర ప్రజలు మదిలో పదిలంగా భద్రపరుచుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యురాలు కే అలివేల, గ్రామ శాఖ కార్యదర్శి బి సునీత, చల్లగొండ అరుణ, వరలక్ష్మి, కే సత్తన్న తదితరులు పాల్గొన్నారు.



# బండారి పోస్టర్ ఆవిష్కరించడం

**జయభేరి, ఉప్పల్ :**
ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, తెలంగాణ ఆటో & వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండారి లక్ష్మారెడ్డి అన్న నీ సైనిక్ పూరి లోని కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బోడుప్పల్ సిద్ధార్థ స్కూల్ ట్రాన్స్పోర్టేషన్ TA & VDA యూనియన్ నాయకులు, రాష్ట్ర కమిటీ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న TA & VDA రాష్ట్ర అధ్యక్షులు షేక్ నబి, జనరల్ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్, రజాక్ రెడ్డి, ప్రచార కార్యదర్శి శ్రీకాంత్, మల్లేష్, సంగమేష్, బోడుప్పల్ సిద్ధార్థ స్కూల్ ట్రాన్స్పోర్టేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు చందర్, జనరల్ సెక్రెటరీ సతీష్ రెడ్డి, క్యాషియర్లు శివ, రాంబాబు, ఆటో మిత్రులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా బండారి లక్ష్మారెడ్డి అన్న పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.



# బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య కార్డులు

**జయభేరి, కాప్రా :**
ఉప్పల్ శాసనసభ బారాస అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవా కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద ప్రారంభించారు. ప్రతి సంవత్సరానికి కుటుంబం మొత్తానికి ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం. 1800జబ్బులకు పైగా ఐదు లక్షల వరకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం. ప్రతి కుటుంబానికి ప్రతి కుటుంబ సభ్యులకి వేరువేరు కార్డులు ఇవ్వడం జరుగుతుంది. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకానికి అర్హులు ఆరోగ్య మిత్రులు ఇంటింటికి తిరిగి ఈ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు బండారి లక్ష్మన్న సేవలను వినియోగించుకోవాలని, అలాగే ఇదే కార్యక్రమంలో కొత్త ఓటరు నమోదు ఉచితంగా చేయబడునని 18 సంవత్సరాలు నిండినటువంటి ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, చక్రపాణి గౌడ్, వెంకటేష్ గౌడ్, రఘు, వెంకటేష్, మనోహర్, టైలర్ శీను, స్వామి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# డ్రైనేజీలు పొంగి తీవ్ర దుర్గంధం

**జయభేరి, మేడిపల్లి :**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ద్వారకా నగర్ ఫేస్ టు లో 8వ డివిజన్, నిన్న పడ్డ చిన్న వర్షానికి డ్రైనేజీలు పొంగి పోతున్నాయి. డ్రైనేజీ వ్యర్థాలన్నీ ద్వారకా నగర్ ఫేస్ టు మెయిన్ రోడ్డులో పేరుకుపోయి తీవ్ర దుర్గంధం, దోమలకు నిలయాలవుతున్నాయి. కాలనీలోని చిన్నపిల్లలు అస్వస్థకు గురవుతున్నారు. టూ వీలర్స్ స్కిట్ అయి పడిపోతున్నాయి. ఇక్కడికి కాలనీవాసులు, ఈ రోడ్డుపై ప్రయాణించేవారు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఇంకా ఎన్ని సంవత్సరాలు నాంచుతారు. ద్వారకా నగర్ ఫేస్ టు ప్రజలు ఇప్పటికైనా మేల్కొని, ఈ సమస్య సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులకు చేరేవరకు ఫార్వర్డ్ చేయండి.

ప్రభాత జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## పరకాల లో పాగా వేసేందుకు వ్యూహం

భిక్షపతి సైతం కాళీప్రసాద్ రాకను స్వాగతిస్తున్నారు. తన ఇమేజికి తోడు పరకాల పట్టణంలో బీజేపీకి మంచి పట్టు ఉండడంతోపాటు, బడుగు బలహీనవర్గాల ఓట్లు ఎక్కువగా ఉండడం కలిసి వస్తుందని లెక్కలేసుకుంటున్నారట కాళీ ప్రసాద్. మున్నూరు కాపు అయిన డాక్టర్‌కు కొండా సురేఖమురళీ దంపతుల సహకారం సైతం అందుతుందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కొండా దంపతులకు రాజకీయ ప్రత్యర్థి అయిన చల్లాను ఓడించేందుకు డాక్టర్‌కు వాళ్ళ సహకారం ఉంటుందన్నది స్థానిక అంచనా. పరకాల నియోజకవర్గంలో పరకాల, నడికూడ, ఆత్మకూరు, సంగెం, దామెర మండలాలు ఉండగా ... మొత్తం ఓటర్లు 2లక్షల 11వేల 660 మంది. అందులో ప్రధానంగా బీసీ సామాజికవర్గాలకు చెందిన ఓట్లు సుమారు 60శాతం ఉన్నాయి. ముదిరాజ్‌ల ఓట్లు 31వేలు, మున్నూరు కాపుల ఓట్లు 32వేలు, గౌడ్స్ 25వేలు, యాదవులకు 22వేలు, పద్మశాలీలకు 15వేలకు పైగా ఓటు బ్యాంకు ఉంది.ఈటల రాజేందర్ మాటకు ముదిరాజ్ సామాజికవర్గం కట్టుబడి ఉంటుందని, అదే సమయంలో సొంత సామాజికవర్గమైన మున్నూరు కాపుల నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందన్న నమ్మకంతో డాక్టర్ కాళీప్రసాద్ ఉన్నారు. మొత్తం మీద అధికారికంగా ప్రకటించకున్నా... పరకాల బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ కాళీ ప్రసాద్ ఫిక్స్ అన్నది పార్టీ కేడర్ మాట. సామాజికవర్గాల సమీకరణలతో ఈసారి పోరు కూడా రసవత్తరంగా మారే అవకాశం ఉందంటున్నారు.

## దేశ నిర్మాణంలో భాగం అవుతా ఎలా అనేది కాలమే నిర్ణయిస్తుంది



కామెంట్ చేయనని స్పష్టం చేశారు.

**ప్రపంచంలో భారత్‌కు గుర్తింపు తెచ్చిన మోదీ**

ప్రధానమంత్రి నరేంద్రమోదీపై చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. మోదీ భారత్ కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారున్నారు. వాజ్ పెయి,మన్మోహన్ సింగ్ అంతగా అంతర్జాతీయ పర్యటనలు చేయలేదని గుర్తు చేసారు. భారత దేశం టెక్నాలజీలో చాలా అడ్వాన్స్ స్టేజ్ లో ఉంది. డీప్ డ్రైవ్ టెక్నాలజీస్ వినియోగంలోకి వస్తున్నాయి. వ్యవసాయం, హెల్త్ రంగాల్లో ఈ టెక్నాలజీ విప్లవాత్మక మార్పులు చూడొచ్చన్నారు. భారత్ లో అనంతమైన సౌర శక్తి ఉంది. సౌర, పవన విద్యుత్.. సహా భారత్ కి డెమోగ్రఫిక్ సానుకూలత చాలా ఎక్కువ ఉన్నాయన్నారు. భారత్ కి యువ శక్తి ఉంది. దేశం అభివృద్ధి చెందిన తర్వాత ప్రజలు పిల్లలు వద్దని అనుకుంటారు. అప్పుడు యువ శక్తి తగ్గుతుంది. అందుకే, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జనాభా పెరగాలి అని కోరుకుంటున్నా. పిల్లల్ని కనాలి అని ప్రోత్సహిస్తున్నామన్నారు. పాపులేషన్ మేనేజ్మెంట్ అనేది ఉండాలన్నారు.

**భారతీయులను చూసి అమెరికా ప్రజలకు అసూయ**

ప్రతి కుటుంబాన్ని మానిటర్ చేసేలా సాంకేతికత వినియోగించుకోవాల్సి ఉందన్నారు. ప్రతి పేద కుటుంబాన్ని పేదరికం నుంచి బయటపడేలా చూడొచ్చన్నారు. అదాని, అంబానీ, టాటా అంటూ కొందరికే ఆస్తులు సృష్టించడం కంటే ప్రతి కుటుంబం అస్తి సృష్టించే అవకాశం కల్పించాల్సి ఉందన్నారు. ప్రతి భారతీయులు గ్లోబల్ ఆలోచనలు చేస్తారన్నారు. ఇక్కడ కూర్చుని గ్లోబల్ అవసరాలు తీర్చే ఉద్యోగం చేయవచ్చని.. ఇండియన్ అనేవాడు భూమి మీద ఎక్కడైనా సర్వైవ్ కాగలడు. భారతీయులకు ఉన్న గొప్ప లక్షణం ఎక్కడైనా సర్వైవ్ అవ్వడమేనన్నారు. జపనీయులు గుంపుగా తప్ప విడిగా బయటకు రారు. భారతీయులు ఏ వాతావరణం అయినా తట్టుకుంటారన్నారు. ఇండియన్ కల్చర్ బెస్ట్ కల్చర్. భారతీయులను చూసి అమెరికా ప్రజలు అసూయ పడుతున్నారన్నారు.

**రూ. 500 ఆపై నోట్ల రద్దు చేయాలని సూచించాను!**

రూ. 500, ఆపై కరెన్సీ నోట్లను రద్దు చేయాలని సూచించానని చంద్రబాబు గుర్తు చేశారు. అలా చేస్తే ఎన్నికల్లో నగదు పంపిణీ ఉండదు. మంచి ప్రభుత్వాలు అధికారంలోకి వస్తాయన్నారు. రాజకీయ అనుభవం ఉన్నవాళ్లెవరూ మోడీని విమర్శించడం లేదని చంద్రబాబు గుర్తు చేశారు. మోడీ వయసు గురించి మాట్లాడే దమ్ము వైసీపీ వాళ్లకు ఉందా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ అభివృద్ధి పై నాకు ఉన్నంత సంతృప్తి ఎవరికి ఉంటుందని ప్రశ్నించారు. ఏపీ, తమిళనాడు లో కాంగ్రెస్ పుంజుకునే అవకాశం లేదని.. దక్షిణాది లో కాంగ్రెస్ ఉంది తెలంగాణ, కర్ణాటక లోనేనన్నారు.



## వరల్డ్ గేమ్స్‌లో తెలంగాణ పోలీస్ అధికారికి పతకాలు

### తెలంగాణ పోలీసుకు గర్వకారణమన్న డీజీపీ అనిల్‌కుమార్

**జయభేరి, హైదరాబాద్ ఆగష్టు 29 :**

కెనడాలో జరిగిన వరల్డ్ గేమ్స్‌లో తెలంగాణ పోలీస్ అధికారి పతకాలు సాధించడం తెలంగాణ పోలీసుకు గర్వకారణమని డీజీపీ అనిల్‌కుమార్ అన్నారు. జులై 28 నుంచి కెనడా లోని విన్నిపెగ్‌లో వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ - 2023 లో పోటీలు జరిగాయి.ఈ పోటీల్లో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్‌లో పాల్గొని పతకాలు సాధించిన రాచకొండ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, రోడ్ సేఫ్టీ వింగ్ అధికారిణి శ్రీబాలను మంగళవారం డీజీపీతో పాటు వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ ఏడీజీపీ అభిలాషా బిష్త్, లా అండ్ ఆర్డర్ ఏడీజీపీ సంజయ్ కుమార్ జైన్ సత్కరించారు. వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్‌లో పాల్గొన్న ఏకైక తెలంగాణ పోలీసు క్రీడాకారిణి ఆమె అని డీజీపీ ప్రశంసించారు. ఆమె అసాధారణమైన నిబద్ధత, పోటీలో ప్రదర్శించిన కృషి వల్ల ఆమె పతకాలు సాధించిందని పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా 70కి పైగా దేశాల నుంచి 8,000 మంది పోలీసు, అగ్నిమాపక అథ్లెట్లు 60 కంటే ఎక్కువ క్రీడలలో పోటీ పడ్డారని వివరించారు. టేబుల్ టెన్నిస్ లో బి శ్రీబాల 40 ప్లస్ మహిళల డబుల్స్‌లో రజత పతకాలు, 40 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో, 40 ప్లస్ మహిళల సింగిల్స్‌లో కాంస్య పతకాలను గెలుచుకుందని వెల్లడించారు.బ్యాడ్మింటన్ లో 40 ప్లస్ మహిళల సింగిల్స్‌లో బంగారు పతకం, మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుందని అన్నారు. మొత్తంగా, ఆమె భారతదేశానికి ఒక స్వర్ణం , రెండు రజత, కాంస్య పతకాలతో సహా ఐదు పతకాలను గెలుచుకుందని డీజీపీ పేర్కొన్నారు. గత యేడాడి రోటర్‌డామ్‌లో జరిగిన పోటీల్లోనూ రజత, కాంస్యపతకాలను సాధించిందని అన్నారు.

# వన్యమృగాలు ఎందుకు దారి తప్పుతున్నాయి

**జయభేరి, తిరుపతి, ఆగస్టు 29 :**



జీవ వైవిధ్యం కలిగిన దట్టమైన అటవీ ప్రాంతం నుండి వన్యమృగాలు దారి తప్పి ఎందుకు బయటకు వస్తున్నాయి. మనుషులను చూస్తే పక్కకు జారుకునే వన్యమృగాలు చిన్నారులపైన దాడులు చేస్తున్న సందర్భాలు ఎందుకు నెలకొంటున్నాయి. ఒక్కసారి శేషాచలం అటవీ ప్రాంతంలో వన్యమృగాల సంతతి పెరగడమే దాడులకు ముఖ్య కారణమా? అసలు శేషాచలం అటవీ ప్రాంతంలో ఏం జరుగుతుంది? వన్యమృగాలు బయటకు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే?కోట్లాది మంది ఆరాధ్యదైవమైన శ్రీనివాసుడు కొలువైయున్న తిరుమలలో ప్రస్తుతం వన్యమృగాల సంచారం అధికమైంది.గత కొద్ది రోజులుగా శేషాచలం అటవీ ప్రాంతం నుండి బయటకు వచ్చిన వన్యమృగాలు ఇటు టీటీడీని, అటు శ్రీవారి భక్తులను టెన్షన్ కు గురి చేస్తున్నాయి. ఈ ఏడాది జూన్ 22వ తారీఖున అలిపిరి నడక మార్గంలో ఓ ఐదేళ్ళ బాలుడు కౌశిక్ పై దాడి చేసిన చిరుత సమీపంలోని అటవీ ప్రాంతంలోకి ఎత్తుకెళ్ళి, బాలుడుని తీవ్రంగా గాయపరిచింది. అయితే చిరుత దాడి నుండి పూర్తి బాలుడు కోలుకోవడంతో టీటీడీ, శ్రీవారి భక్తులు కొంత ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనను మరువక ముందే బాలుడిపై చిరుత దాడి చేసిన ఘటనకు కూతవేటు దూరంలోనే ఆరేళ్ళ బాలిక లక్షితపై దాడి చేసిన చిరుత సమీపంలోని అటవీ ప్రాంతంలోకి ఎత్తుకెళ్ళి క్రూరంగా చంపేసింది. ఈ ఘటనతో ఒక్కసారిగా టీటీడీ ఉలిక్కి పాటుకు గురైంది. శేషాచల అటవీ ప్రాంతంలో కోవిడ్ ముందు వరకు చిరుతల సంతతి తక్కువగా ఉండేది. కేవలం తిరుమల పరిసర ప్రాంతాల్లో 8 నుంచి 10 వరకు ఉన్న చిరుతల సంఖ్య ఉండేది. కోవిడ్ సమయంలో భక్తుల రద్దీ లేకపోవడం కారణంగా ఈ ప్రాంతం ఒక్కసారిగా నిర్మానుషంగా మారిన సందర్భంలో చిరుతలకు స్వేచ్ఛ లభించడంతో చిరుతలు కలయిక అధికంగా జరిగింది. దీంతో వీటి సంతతి గణనీయంగా పెరిగింది. ఇటీవల చిన్నారులపై చిరుతపులులు దాడి చేసిన ఘటన తర్వాత టీటీడీ అటవీశాఖ అధికారులు చిరుతల సంతతిపై పూర్తిస్థాయిలో ఆరా తీశారు. ఈ క్రమంలోనే తిరుమల పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం 40కు పైగానే చిరుతలు సంఖ్య ఉన్నట్టు అటవీ శాఖ అధికారులు అంచనాకు వచ్చారు. చిరుతలతో పాటుగా, ఎలుగుబంటుల సంచారం టీటీడీని కలవర పాటుకు గురి చేస్తుంది. ఇక సాధారణంగా వర్షా కాలంలో(చిత్త కార్తీక మాసం) నెలలో చిరుతలు అధికంగా కలయిక సాగించే మాసం కావునా చిరుతలు ఒకవైపు నుండి మరోవైపుకు కలయిక సాగించేందుకు వెళ్తున్న తరుణంలో చిరుతల సంచారం అధికంగా ఉండవచ్చనే టీటీడీ అటవీ శాఖ అధికారులు నిర్ధారణకు వచ్చారు. ఈ క్రమంలోనే అలిపిరి నడక మార్గంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంకు కోతవేటు దూరంలో ఉన్న ఓ నీటి తొట్టిలో రెండు రోజుల క్రితం ఓ ఏలుగుబంటి ఉన్నట్టు అటవీశాఖ అధికారులు గుర్తించారు. అయితే మత్తు మందు ఇచ్చి ఎలుగుబంటిని బంధించేందుకు అటవీ శాఖ అధికారులు సహాలవిధాలుగా ప్రయత్నం చేసినప్పటికీ అధికారుల ప్లాన్ ను చిత్తు చేస్తూ ఏలుగుబంటి తప్పించుకుంది. ఈ క్రమంలో శ్రీవారి మెట్టు మార్గంతో పాటుగా అలిపిరి నడక మార్గంలో ఎలుగుబంటులను బంధించేందుకు 100 మంది సిబ్బందిని టీటీడీ అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. దట్టమైన చెట్లతో నిండిన శేషాచల అటవీ ప్రాంతం ఎన్నో వన్యప్రాణులు, వన్యమృగాలకు ఆవాస స్థలం. తిరుపతి నుండి తిరుమలకు వెళ్లే మార్గాలలో వన్యప్రాణులు భక్తులకు కనువిందు చేస్తూ ఉంటాయి. ఇలా వన్యప్రాణులను చూసిన భక్తులు ఆనందంతో వాటికి ఆహారం తినిపించేందుకు, వాటితో ఫోటోలు దిగేందుకు ఎక్కువ ఉత్సాహం చూపిస్తుంటారు. ఈ క్రమంలోనే వన్యప్రాణులు ఆయా ప్రదేశాలలో అధికంగా తిరుగుతూ ఉండడం కారణంగా ఆ ప్రదేశాలకు వేట సాగించేందుకు చిరుతలు వస్తున్నట్లు టీటీడీ అటవీశాఖ అధికారులు గుర్తించారు.

అంతే కాకుండా శేషాచలం అటవీ ప్రాంతంలో వన్యమృగాలు నీటి కొరత ఉండడం కారణంగా దాహార్తిని తీర్చుకునేందుకు అటవీ ప్రాంతం నుండి బయటకు వస్తున్నాయని, అయితే నడక మార్గాలకు దూరంగా అటవీ ప్రాంతంలో చెక్ డ్యాంలను ఏర్పాటు చేయడం ద్వారా వన్యమృగాలు అక్కడే ఉండే సంచరించే అవకాశం ఉంటుందని అటవీ శాఖ నిపుణులు చెబుతున్నారు. అటవీ ప్రాంతంలో అన్ని రకాల జంతువుల సమతుల్యంగా ఉన్నప్పుడే పర్యావరణ పరిరక్షణ జరుగుతుంది. శేషాచలంలోని చిరుతలను, ఎలుగుబంటులను ఇక్కడి నుండి తరలిస్తే, పర్యావరణ అసమతుల్యం ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చిరుతల వేటలో అధికారులు అతిఉత్సాహం చూపించకుండా నడక మార్గాలకు సమీపంలోని వన్యమృగాల బంధించి వాటిని మాత్రమే మరోక ప్రాంతంలో వదిలి పెట్టాలని నిపుణులు చెబుతున్నారు.చిరుత దాడి నేపథ్యంలో తిరుమల అటవీ ప్రాంతంలోని అలిపిరి నడక మార్గంలో 300 ట్రాప్ కెమెరాలు, శ్రీవారి మెట్టు మార్గంలో యనభై ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశామని సిసిఎఫ్ నాగేశ్వర రావు వెల్లడించారు. అదేవిధంగా 100 మంది సిబ్బంది క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నారని, మోకాళ్ళ మెట్టు, నరసింహ స్వామి ఆలయం ఆవరణలో ట్రంక్ లైజింగ్ ఎక్వింప్మెంట్ సిద్ధంగా పెట్టుకున్నాంమని, మెట్ల మార్గంలో వంద మంది గ్రూప్ లుగా వెళ్ళాలని కోరారు.

టీటీడీ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, చిరుత, ఎలుగు బంటి కూడా ఈ పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్నాయని, నడక మార్గంలో గణనీయంగా తగ్గిన భక్తులు సంఖ్య తగ్గిందన్నారు. లక్షితను చంపినది చిరుతనే అని నిర్ధారణ అయ్యింది. కానీ ఇప్ఒటి వరకూ పట్టుకున్న రెండు చిరుతలో ఏది అనేది రిపోర్ట్ రావాల్సి ఉందన్నారు. ఏడో మైలు వద్ద ఒక చిరుత, ఎలుగు బంటి మాత్రమే ఉన్నట్టు కెమెరా ట్రాప్ ద్వారా తెలుస్తోందని, వైల్డ్ లైఫ్ ఇండియా వారి గైడ్ లైన్స్ ప్రకారం కంచె ఏర్పాటుపై నిర్ణయం ఉంటుందని, మహారాష్ట్ర నుంచి కొన్ని బోనులు తీసుకు వచ్చి వాటిని కొన్ని రీమోడల్ చేస్తున్నట్లు చెప్పారు. కంపా ఫండ్స్ తో అటవీ సమీప ప్రాంతాల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నాంమని, జూలై నుంచి సెప్టెంబర్ వరకు జంతువులు సంపర్కం సమయం వల్ల చిరుతల కదలికలు ఎక్కువ అయ్యాయని సిసిఎఫ్ నాగేశ్వరరావు తెలియజేశారు.

# టైట్ షెడ్యూల్ లో జనసేనాని

## సగం రోజులు యాత్ర.. సగం రోజులు సినిమాలు..

**జయభేరి, విశాఖపట్టణం, ఆగస్టు 29 :**



పవన్ కల్యాణ్ వారాహి విజయయాత్ర ద్వారా పార్టీ నేతలు, కేడర్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. అయితే వారాహి యాత్ర ప్రారంభం అయిన తర్వాత మొదటి మూడు విడతల యాత్రలకు మధ్యలో పెద్దగా గ్యాప్ తీసుకోలేదు. కేవలం బ్రో సినిమా రిలీజ్ సమయంలో మాత్రం కాస్త విరామం తీసుకున్నారు. కానీ ప్రస్తుతం పవన్ చేస్తున్న సినిమా ప్రాజెక్టులతో అటు యాత్రకు ఇటు సినిమాలకు ఇబ్బంది లేకుండా షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. సెప్టెంబర్ 2వ తేదీ పవన్ కల్యాణ్ పుట్టినరోజు ఉంది. అప్పటినుంచి పన్నెండో తేదీ వరకూ షూటింగ్‌లోనే ఉంటారని తెలిసింది. ఇక సెప్టెంబర్ మూడో వారం నుంచి నాలుగో విడత వారాహి యాత్ర ప్రారంభమయ్యే ఛాన్స్ ఉందంటున్నారు. దానికి తగ్గట్లుగా రూట్ మ్యాప్ కూడా సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. డిసెంబర్ చివరి వరకూ పవన్ కళ్యాణ్ కు సినిమా షూటింగ్‌లు ఉన్నాయి. దీంతో ఈ నాలుగు నెలలు ప్రతి నెలా సగం రోజులు సినిమా షూటింగ్‌కు, మరో సగం రోజులు పార్టీకి కేటాయించేలా కసరత్తు చేస్తున్నారు. నెలలో సగం రోజులు పూర్తి స్థాయిలో పార్టీపై దృష్టి సారించనున్నట్లు పేర్కొంటున్నారు పార్టీ నేతలు.. ఇదే సమయంలో వారాహి యాత్రతో పాటు పార్టీ జాయినింగ్స్, నియోజకవర్గాల వారీగా సమీక్షలపైనా దృష్టి పెట్టేలా షెడ్యూల్ రూపొందిస్తున్నట్లు తెలిసింది. ఇక జనవరి నుంచి సినిమాలకు పూర్తి దూరంగా ఉంటూ కేవలం రాజకీయాలపైనే దృష్టి పెడతారట పవన్ కళ్యాణ్.

ఎన్నికల వరకూ మొత్తం 100 రోజుల పాటు 100 సభలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారట. వారాహి యాత్రలో కవర్ కాని అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనవరి నుంచి పవన్ బహిరంగ సభలు నిర్వహించేలా రూట్ మ్యాప్ సిద్ధం చేసే పనిలో ఉన్నారని తెలుస్తోంది.పవన్ కళ్యాణ్ మూడు విడతల వారాహి యాత్ర అనంతరం.. కేవలం కొన్ని ప్రాంతాలకే పవన్ యాత్ర పరిమితమవుతుందని.. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు ఉండవని రాజకీయంగా విమర్శలు వచ్చాయి. కానీ పవన్ కల్యాణ్ తాజా షెడ్యూల్ ప్రకారం.. అన్ని జిల్లాల్లో పర్యటనలు ఉంటాయంటున్నారు. పార్టీ నేతలు.. ముఖ్యంగా పార్టీకి పట్టున్న నియోజకవర్గాల్లో ముందుగా పర్యటన చేయడం.. అక్కడ ఖచ్చితంగా విజయం సాధించాలని ముందుకెళ్తున్నారు. ఇక జనవరి నుంచి మొత్తం 175 నియోజకవర్గాల్లో పర్యటనలు,100 బహిరంగ సభల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థానాలు కవర్ చేయాలనుకుంటున్నారు. అయితే పొత్తులపై స్పష్టత వచ్చినా.. రాకున్నా ఈలోగానే మెజార్టీ స్థానాలు కవర్ చేసేలా షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నారు. మొత్తానికి పవన్ వారాహి యాత్ర కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉండేలా జనసేన పార్టీ అధినేత కసరత్తు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. పవర్ స్టార్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ గత కొన్నేళ్లుగా సినిమాలు, రాజకీయాలు రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు డిసెంబర్ దాకా ఆయనకు హెక్టిక్ షెడ్యూల్ ఉండబోతోందని తెలుస్తోందిజనసేనాని పవన్ వారాహి విజయయాత్ర ఇప్పటికే మూడు విడతలు ముగిసింది.

ఉభయ గోదావరి జిల్లాలు, విశాఖలో పవన్ కల్యాణ్ పర్యటించారు. అయితే తర్వాతి విడత గురించి తాజాగా అప్డేట్ వచ్చింది.. ఇక పవన్ కల్యాణ్ చేస్తున్న సినిమాల విషయానికి వస్తే 'ఓజీ' సినిమా మాత్రమే ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. అటు మరో సినిమా 'హరిహర వీరమల్లు' అప్డేట్ వచ్చి చాలా కాలం అయింది. ఉస్తాద్ భగత్ సింగ్ ది కూడా అదే పరిస్థితి. మరి ఇంతటి టైట్ ప్యాక్డ్ షెడ్యూల్ లో ఎన్నికలు వచ్చేలోగా ఈ సినిమాల షూటింగ్స్ ని పవన్ కల్యాణ్ ఏ మేరకు పూర్తి చేస్తారనేది ఆసక్తిగా మారింది.

# క్లాస్ రూమ్ లో ఫోన్ల వాడకంపై నిషేధం

**జయభేరి, గుంటూరు, ఆగస్టు 29 :**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో సెల్ ఫోన్లను నిషేధిస్తూ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకనుంచి బోధన సమయంలో తరగతి గదుల్లో సెల్‌ఫోన్‌లు వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. మొబైల్ ఫోన్లను వ్యక్తిగత పనులకు వాడుతూ విద్యార్థులకు నష్టం కలిగిస్తున్నారంటోంది ప్రభుత్వం. బోధనా ప్రమాణాల పెంపునకు ఇది ఆటంకంగా మారిందని చెబుతోంది. తరగతి గదిలో బోధనా ప్రమాణాలు పెంచడంలో భాగంగానే సెల్ ఫోన్ల వాడకంపై నిషేదం విధించినట్లు రాష్ట్ర సర్కార్ తెలిపింది. మొబైల్ ఫోన్లు ఎందుకు నిషేధిస్తున్నాం. ఉపాధ్యాయులు,విద్యార్థులు ఎలాంటి నిబంధనలు ఫాలో కావాలి.. నిబంధనలు పాటించని వారిపై ఎలాంటి చర్యలుంటాయి అనే అంశాలతో కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని జిల్లాల డీఈవోలు,ఆర్జేడీలకు ఈ ఆదేశాలు కఠినంగా అమలయ్యేలా చూడాలని సూచించింది.తరగతి గదుల్లో ఉపాధ్యాయులు వృత్తిపరమైన అవసరాలకు కాకుండా వ్యక్తిగత అవసరాల కోసం మొబైల్ ఫోన్లు ఉపయోగిస్తూ బోధనా సమయాన్ని వృధా చేస్తున్నారంటోంది ప్రభుత్వం. అంతేకాదు యునెస్కో 2003 లో ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆదేశాల్లో పేర్కొంది.ఆగస్టు మూడో తేదీన విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ నిర్వహించిన సమావేశంలో నిపుణుల అభిప్రాయాలు తీసుకున్నారు. పాఠశాలల్లో టెక్నాలజీ వినియోగంగుడ్ గవర్నెన్స్‌కు సంబంధించి విద్యావేత్తలు,నిపుణుల అభిప్రాయాల ఆధారంగా ఈ ఆదేశాలిచ్చినట్లు పేర్కొంది.నిపుణుల అభిప్రాయాల ఆధారంగా సెల్ ఫోన్‌ల వల్ల విద్యార్థుల అకడమిక్ పెర్మార్మెన్స్‌కు కు నష్టం కలుగుతుందనే ఉద్దేశంతోనే తరగతి గదుల్లో బ్యాన్ చేస్తున్నట్లు పేర్కొంది సర్కార్. మొబైల్ ఫోన్ వాడకంపై టీచర్లతో పాటు విద్యార్థులకు కూడా కొన్ని కండిషన్స్ పెట్టింది. తరగతి గదుల్లోకి ఉపాధ్యాయులు సెల్ ఫోన్ తీసుకెళ్లకూడదు. బోధనా సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్ వాడకూడదని పేర్కొంది. తరగతిలో విద్యార్థుల హాజరు తీసుకున్న తర్వాత మొబైల్ ఫోన్ లను సైలెండ్ మోడ్ లో పెట్టి హెడ్మాస్టర్‌కు అప్పగించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. హెడ్మాస్టర్ గదిలో లేదా క్లర్క్ వద్ద డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అత్యవసరం అయితే హెడ్మాస్టర్ అనుమతి తీసుకుని ఉపయోగించాల్సి ఉంటుంది. తరగతి గదుల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసి ఎల్ఈడీ ప్యానళ్లు, స్మార్ట్ టీవీలను కేవలం బోధన కొరకు మాత్రమే ఉపయోగించాలని పేర్కొంది. ఉపాధ్యాయులు ఉదయం తొమ్మిదిన్నరకు ముందు సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే సెల్ ఫోన్ వినియోగించాల్సి ఉంటుంది. ఒకవేళ అటెండెన్స్ తీసుకోవడం ఆలస్యం అయితే సంబంధిత హెడ్మాస్టర్ అనుమతితో సెల్ ఫోన్ ఉపయోగించాల్సి ఉంటుంది. మొదటి సారి నిబంధనలు ఉల్లంఘిస్తే మరోసారి ఇలా చేయమని సంబంధిత ఉపాధ్యాయుడు.. హెడ్మాస్టర్‌కు రాతపూర్వకంగా వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. రెండోసారి మండల విద్యాశాఖాధికారితో మాట్లాడిన తర్వాత మాత్రమే సెల్ ఫోన్ తీసుకోవాల్సి ఉంటుంది. మూడోసారి గనుక రిపీట్ అయితే ఉపాధ్యాయుడి సెల్ ఫోన్‌ను డీఈవోకు సరెండర్ చేయాల్సి ఉంటుంది. డీఈవోతో చర్చించిన తర్వాత మాత్రమే సర్వీస్ రిజిస్టర్‌లో నమోదు చేసి సెల్ ఫోన్ తీసుకోవాల్సి ఉంటుంది.పాఠశాల విద్యాశాఖ అధికారులు అకస్మిక తనిఖీల సమయంలో సెల్ ఫోన్ నిషేధం నిబంధనలు ఖచ్చితంగా అమలవుతున్నాయో లేదో చూడాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. బయటి వ్యక్తులు గాని విద్యార్థులు గానీ నిబంధనల విషయంలో ఫిర్యాదు చేస్తే సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్‌ను బాధ్యులు చేసేలా ఆదేశాలిచ్చింది. పాఠశాలల్లో తనిఖీల సమయంలో నిబంధనలు ఉల్లంఘించనట్లు తేలితే హెడ్మాస్టర్లదే బాధ్యత అని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఆదేశాల్లో పేర్కొన్నారు. కొన్ని రోజుల పాటు ఈ నిబంధనలకు సంబంధించి పూర్తి స్థాయిలో అన్ని పాఠశాలలకు అవగాహన కల్పించిన తర్వాత కఠినంగా అమలుచేయాలని అధికారులకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.



## ప్రాణం పోయినా ఆ పార్టీల్లోకి వెళ్లను

### సంచలన కామెంట్స్ చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్

**జయభేరి, హైదరాబాద్ :**

బీజేపీ సస్పెండెడ్ నాయకుడు, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రాణం పోయినా తాను బీఆర్ఎస్ గానీ, కాంగ్రెస్ పార్టీలో గానీ చేరబోనని ప్రకటించారు. అంతే కాదు సెక్యూలర్ అని చెప్పుకునే ఏ పార్టీలోనూ తాను చేరే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సస్పెన్షన్ ఎత్తివేతపై బీజేపీ నాయకత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని రాజాసింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో గోషామహల్ నుంచే తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, మళ్లీ జయకేతనం ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు రాజాసింగ్. ఒకవేళ బీజేపీ గనక తనకు టికెట్ ఇవ్వకుంటే కొన్నాళ్లు రాజకీయాలు పక్కన పెట్టి హిందూ రాజ్య స్థాపన కోసం కృషి చేస్తానని అన్నారు. దేశాన్ని హిందూ రాజ్యం చేయాలన్నదే తన లక్ష్యంగా ప్రకటించారు రాజాసింగ్. ఇదే సమయంలో బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు రాజాసింగ్. గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థిని దారుసలామ్‌లో ఎంపిక చేస్తారని విమర్శించారు.

## రూట్లు మారుస్తున్న సైబర్ నేరగాళ్లు

### బంగారం ట్రేడింగ్‌తో భారీ మోసాలు

**జయభేరి, హైదరాబాద్ :**

ఈ మధ్య ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. లోన్లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలకు పాల్పడి సైబర్ నేరగాళ్లు లభాలను ఆర్జిస్తున్నారు. కొత్త తరహా జిత్తులతో అమాయకులకు వల వేసి వాడుకుంటున్నారు. ముందుగా అందమైన అమ్మాయి ఫోటోను వాట్సాప్ ప్రొఫైల్ పిక్చర్‌గా పెట్టి ఆకర్షిస్తున్నారు. ప్రస్తుతం బంగారం రేటు మార్కెట్లో చాలా బాగుంది. అందులో పెట్టుబడి పెడితే ప్రతిరోజూ 5 లక్షల రూపాయల వరకు సంపాదించవచ్చని చెబుతూ మెసేజ్‌లు పెడుతున్నారు. ఇప్పటిదాక పార్ట్ టైం జాబ్స్, క్రిప్టో ట్రేడింగ్ పేరుతో సైబర్ నేరగాళ్లు అమాయకులకు వల వేసేవారు. అయితే ఇప్పుడు మళ్లీ కొత్త రూట్లను వెతుక్కుంటున్నారు. వీటివల్ల భారీ ఎత్తున మోసాలకు పాల్పడుతున్నారు. అత్యాశకు పోతున్నటువంటి చాలామంది ఈ సైబర్ నేరగాళ్ల చేతిలో చిక్కి బలైపోతున్నారు. ఆ తర్వాత తాము డబ్బులు పోగొట్టుకున్నామంటూ పోలీస్ స్టేషన్లకు వెళ్లి ఫిర్యాదులు చేస్తున్నారు. మరో విషయం ఏంటంటే నేరగాళ్లు ఇలా సేకరించిన డబ్బును మొత్తం క్రిప్టో రూపంలో విదేశాలకు తరలిస్తున్నారు. దీంతో సైబర్ కేటుగాళ్లు చేస్తున్నటువంటి ఈ వ్యవహారంపై ఇప్పటికే పోలీసులు దృష్టి పెట్టారు. గత కొన్ని రోజులుగా ఇలాంటి ముఠాలను అరెస్టు చేస్తూ వస్తున్నారు. రోజుకో కొత్త ఆలోచనతో మోసాలు చేసే ఈ సైబర్ చీటర్స్, ఇప్పుడు బంగారం మార్కెట్‌పై ఫోకస్ పెట్టడం కలకలం రేపుతోంది. బంగారం మార్కెట్ బయట చాలా నడుస్తోంది. గోల్డ్ ట్రేడింగ్ గురించి చర్చించేందుకు మీరు మా గ్రూప్‌లోకి రండి.. అంటూ మెసేజ్ పెట్టి ఆహ్వానిస్తున్నారు. అయితే ఇది నిజమని నమ్మి చాలా మంది వారి చేతిలో మోసపోతున్నారు. ఆ సైబర్ నేరగాళ్లు చెప్పినట్లు విని.. ట్రేడింగ్ చేయాలంటూ డబ్బులు డిపాజిట్ చేసేస్తున్నారు.

జయభేరి సినిమా

# నా సామిరంగ మాస్ జాతరే..



అగ్ర హీరో అక్కినేని నాగార్జున నటిస్తున్న తాజా చిత్రానికి 'నా సామిరంగ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. మంగళవారం నాగార్జున జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఏఎన్నార్ నటించిన 'సిపాయి చిన్నయ్య' సినిమాలోని 'నా సామిరంగ' అనే పాటను టైటిల్‌గా తీసుకోవడం విశేషం. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో నాగార్జున మాస్ అవతారంలో కనిపిస్తున్నారు. ఇక ఫస్ట్‌గ్లింప్స్‌లో ఆయన ప్రత్యర్థుల ఆటకట్టిస్తూ యాక్షన్ మోడ్‌లో కనిపించారు. నాగార్జున మాస్ లుక్స్, విజువల్స్ ప్రత్యేకాకర్షణగా నిలిచాయి. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం. కీరవాణి, కథ, సంభాషణలు: ప్రసన్నకుమార్ బెజవాడ, దర్శకత్వం: విజయ్ బిన్ని.



# ఐదు భాషల్లో డబ్బింగ్

అగ్ర కథానాయిక శృతిహాసన్ కేవలం నటనకే పరిమితం కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు తెచ్చుకుంటున్నది. సంగీతంపై ఈ భామకు ఉన్న ఆసక్తి గురించి అందరికి తెలిసిందే. ఇప్పటికే పలు ప్రైవేట్ ఆల్బమ్స్‌లో తన గాత్రంతో ఆకట్టుకుందీ భామ. అలాగే లిరిక్ రైటర్‌గా కూడా పేరు తెచ్చుకుంది. తాజాగా ఆమె మరో ఘనతను సాధించింది. ప్రస్తుతం శృతిహాసన్.. ప్రభాస్ సరసన 'సలార్' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదలకానుంది. ఈ సినిమా కోసం నాలుగు దక్షిణాది భాషలతో పాటు హిందీలో కూడా సొంతంగా డబ్బింగ్ చెప్పబోతున్నది శృతిహాసన్. ఇప్పటికే మూడు భాషల్లో డబ్బింగ్ పూర్తి చేసిందని తెలిసింది. ఐదు భాషల్లో ఆమెకు మంచి పట్టు ఉండటంతో డబ్బింగ్ సాఫీగా సాగిపోతున్నదని చిత్ర బృందం పేర్కొంది.

# బాయ్స్ హాస్టల్ సక్సెస్ మీట్



టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి కన్నడ బ్లాక్ బస్టర్ హాస్టల్ హుడుగారు బేకగిద్దరేను తెలుగులో 'బాయ్స్ హాస్టల్' పేరుతో గ్రాండ్ గా విడుదల చేశాయి. నితిన్ కృష్ణమూర్తి ఈ చిత్రంతో దర్శకుడిగా అరంగేట్రం చేశారు. ఇందులో ప్రజ్వల్ బిపి, మంజునాథ్ నాయక, రాకేష్ రాజ్‌కుమార్, శ్రీవత్స, తేజస్ జయన్న ఉర్స్ ప్రధాన పాత్రలు పోషించగా, రిషబ్ శెట్టి, పవన్ కుమార్, షైన్ శెట్టి, రష్మీ గౌతమ్, తరుణ్ భాస్కర్ అతిథి పాత్రల్లో నటించారు. బాయ్స్ హాస్టల్ ఆగస్టు 26న తెలుగులో విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించి 'స్టూడెంట్ ఫిల్మ్ అఫ్ ది ఇయర్' గా నిలిచింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. సక్సెస్ మీట్ లో నిర్మాత సుప్రియ యార్లగడ్డ మాట్లాడుతూ.. మంచి కంటెంట్ ఎక్కడున్నా ఆదరించడం తెలుగు ప్రేక్షకుల ప్రత్యేకత. 'హాస్టల్ బాయ్స్' చిత్రంతో అది మరోసారి రుజువయింది. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చిన చిత్రం బాయ్స్ హాస్టల్. థియేటర్ లో ప్రేక్షకుల నవ్వులు చూస్తున్నపుడు వచ్చే తృప్తి వేరు. అలాంటి గొప్ప తృప్తి, మజాని ఇచ్చిన చిత్రమిది. నాగార్జున ఈ సినిమా చేస్తున్నపుడు ఏ జోనర్ సినిమా అని అడిగారు. ఏం చెప్పాలో కాసేపు ఆలోచించాను. ఎందుకంటే ఇది చాలా కొత్త తరహా చిత్రం. నాగర్జున ఈ సినిమా చూసి.. 'చాలా యూనిక్ గా వుంది కదా' అన్నారు. ఇలాంటి సినిమాలు చేస్తున్నప్పుడు మాకు కూడా కొత్తకొత్తగా ఆలోచనలు పుడతాయి. సినిమాని థియేటర్ లో చూడండి. తప్పకుండా మిమ్మల్ని నవ్విస్తుంది. ఇది మా గ్యారెంటీ'' అన్నారు. నిర్మాత అనురాగ్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్తదనం ఉన్న కంటెంట్ ని ఆదరించడంలో తెలుగు ప్రేక్షకులకు ముందుంటారు. స్టూడెంట్స్, హాస్టల్ లో చదువుకున్న వాళ్ళు ఈ సినిమాని చూసి ఎంజాయ్ చేయాలని కోరుతున్నాం. థియేటర్స్ లో అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్ర యూనిట్ కన్నడలో కూడా కొత్తవాళ్ళు.ఇండియాలోనే ఇలాంటి సినిమా రాలేదు. ఇలాంటి కొత్త ప్రయత్నాలని ప్రోత్సహిస్తే మరిన్ని కొత్త తరహా చిత్రాలు వస్తాయి. సినిమాని ఆదరించిన ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు'' తెలిపారు. నిర్మాత శరత్ మాట్లాడుతూ.. సినిమా చూసిన అందరికీ విపరీతంగా నచ్చుతుంది. కొత్త ప్రయత్నం చేస్తే అభినందించే ప్రేక్షకులు ఉన్నారని మరోసారి రుజువయింది. అందుకే వన్ ప్లస్ వన్ ఆఫర్ పెట్టాలని నిర్ణయించాం. సునీల్ నారంగ్ గారికి, సుప్రియ గారికి కృతజ్ఞతలు. చాలా ఎక్కువ మందికి మా సినిమా చేరాలనే ఉద్దేశం ఈ నిర్ణయం తీసుకున్నాం. సినిమా చాలా బాగుంది. తప్పకుండా చూడండి. ఎంజాయ్ చేస్తారు. తెలుగు ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. ఈ చిత్రం యూనిట్ కు థాంక్స్. చాలా కష్టపడ్డారు. చాయ్ బిస్కెట్ టీం కూడా చాలా హార్డ్ వర్క్ చేసింది. తెలుగు డబ్బింగ్ కి మంచి పేరు రావడం ఆనందంగా వుంది. మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు'' తెలిపారు. దర్శకుడు నితిన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఇది తెలుగు సినిమాలా వుండాలని చాలా హార్డ్ వర్క్ చేసి డబ్ చేశాం. అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ నిర్మాతలకు థాంక్స్. తెలుగులో వస్తున్న ఆదరణ గొప్ప ఆనందాన్ని ఇస్తోంది. కొత్తవారిని సపోర్ట్ చేయడంలో తెలుగు ప్రేక్షకులు ఒక అడుగుముందు ఉంటారని విన్నాను. ఇప్పుడు చూస్తున్నాను. మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు'' తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో బాయ్స్ హాస్టల్ చిత్ర యూనిట్ పాల్గొన్నారు.


# అందరూ మంచివాళ్లే!



'సీతారామం' చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది మరాఠీ సోయగం మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం ఈ భామ తెలుగుతో పాటు హిందీలో కూడా భారీ అవకాశాలను దక్కించుకుంటున్నది. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగులో నాని, విజయ్ దేవరకొండ చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నది. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన సహనటులపై ప్రశంసలు కురిపించింది మృణాల్ ఠాకూర్. వాళ్లందరూ ఎంతో మంచివాళ్లని, వారి పరిచయం వల్ల జీవితాన్ని కొత్త దృక్కోణంలో చూస్తున్నానని పేర్కొంది. ఆమె మాట్లాడుతూ "'సీతారామం' కోస్టార్ దుల్కర్ సల్మాన్ ద్వారా సంభాషణలను ఎలా చెప్పాలో నేర్చుకున్నా. ఇప్పుడు ఎలాంటి పొరపాట్లు లేకుండా డైలాగ్స్ చెప్పగలననే నమ్మకం ఏర్పడింది. ఇక నాని చాలా సింపుల్‌గా ఉంటాడు. కెరీర్ అంటే పరుగుపందెం కాదని, అందరికంటే ముందుండాలనే కోరిక వల్ల మనశ్శాంతి కోల్పోతామని ఆయన ఎప్పుడూ చెబుతుంటారు' అని చెప్పింది. 'సీతారామం' చిత్రం తన కెరీర్‌లో మైలురాయి వంటిదని..ఆ సినిమాలో అవకాశాన్నిచ్చిన దర్శకుడు హను రాఘవపూడికి జీవితాంతం కృతజ్ఞతగా ఉంటానని తెలిపింది . ప్రస్తుతం ఈ భామ తెలుగు, తమిళం, హిందీలో భాషల్లో ఐదు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# ఎంపీ సంతోష్ కుమార్ క్లాప్ తో రాకింగ్ రాకేష్ కొత్త చిత్రం

గ్రీన్ టీ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో విభూది క్రియేషన్స్ పతాకంపై గరుడవేగ మేకింగ్స్ ప్రొడక్షన్ నెంబర్ 1 ఈ రోజు పూజా కార్యక్రమాలతో గ్రాండ్ గా ప్రారంభమైయింది. 'జబర్దస్త్' షో తో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రాకింగ్ రాకేష్ ఈ చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. గరుడవేగ లాంటి ఎన్నో అద్భుతమైన చిత్రాలకు డీవోపీ గా పని చేసిన అంజి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అనన్య హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రం లాంచింగ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. తెలంగాణ ఎంపీ (రాజ్యసభ) సంతోష్‌కుమార్ క్లాప్ కొట్టారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి రోజా సెల్వమణి కెమరా స్విచాన్ చేశారు. ముహూర్తపు సన్నివేశానికి తనికెళ్ళ భరణి గౌరవ దర్శకత్వం వహించగా సాయి కుమార్ మేకర్స్ కి స్క్రిప్ట్ అందజేశారు. చిత్ర ప్రారంభోత్సవంలో తెలంగాణ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో ఫౌండర్ రాఘవ, వివెన్ ఆదిత్య, ప్రవీణ, అనిల్ కడియాల, ధనరాజ్, తాగుబోతు రమేష్, అదిరే అభి తదితరులు పాల్గొన్నారు. లాంచింగ్ ఈవెంట్ లో ఎంపీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. రాకేష్ కి ఆల్ ది వెరీ బెస్ట్. తను ఇంకెన్నో చిత్రాలు చేయాలి. మంచి నటుడిగా, నిర్మాతగా గా పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నాను. చిత్ర యూనిట్ కు ఆల్ ది బెస్ట్'' తెలిపారు. మంత్రి రోజా సెల్వమణి మాట్లాడుతూ.. రాకేష్ నా కొడుకు లాంటివాడు. ఎప్పటి నుంచో తనకి లీడ్ రోల్ చేయాలని వుంది. ఈ సినిమాతో అది నెరవేరుతోంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించి మరెన్నో సినిమాలు చేసి ప్రజలకు ఆనందాన్ని పంచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. తనికెళ్ళ భరిణి మాట్లాడుతూ.. రాకేష్ ప్రతిభావంతుడు. హీరోగా, నిర్మాతగా ప్రయాణం మొదలుపెట్టడం ఆనందంగా వుంది. రాకేష్ మా గురువు గారు రాళ్ళపల్లి గారి కూడా ఇష్టమైన శిష్యుడు. చిన్న సినిమాలు పెద్దగా అవుతున్నాయి. ఈ సినిమా కూడా పెద్ద విజయం సాధించి రాకేష్ మరో పది సినిమాకు చేసే స్థాయికి రావాలని కోరుకుంటున్నాను. బిక్షపతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాకేష్ బుల్లితెరపై ఇప్పటికే పాపులర్ . ఈ సినిమాతో ప్రజలకు వినోదం పంచె చిత్రాన్ని అందిస్తాడని ఆశిస్తున్నాను'' అన్నారు. ఈ చిత్రాన్ని ఒక పల్లె మట్టివాసన తెలిసే సినిమాగా రూపొందిస్తున్నామని యూనిట్ తెలిపింది.






# నాట్ రామయ్యా వస్తావయ్యా డాన్స్ తో దుమ్ము రేపిన షారూఖ్ ఖాన్

కింగ్ ఖాన్ షారూఖ్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్ 'జవాన్'. హ్యూజ్ ఎక్స్ పెక్టేషన్స్ తో సెప్టెంబర్ 7న రిలీజ్ అవుతోన్న ఈ సినిమానుంచి మంగళవారం 'నాట్ రామయ్యా వస్తావయ్యా' సాంగ్ ను మేకర్స్ విడుదల చేశారు. రీసెంట్ గా #AskSRK సెషన్ లో షారూఖ్ తన అభిమానులతో మాట్లాడుతూ 'నాట్ రామయ్యా వస్తావయ్యా' సాంగ్ గ్లింప్స్ ను విడుదల చేసి ఆశ్చర్యంలో ముంచెత్తారు. దీంతో మూడో సాంగ్ ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని అంరదూ ఆసక్తిగా ఎదురు చూడసాగారు. ఎట్టకేలకు ఈ నిరీక్షణకు తెరపడుతూ 'నాట్ రామయ్యా వస్తావయ్యా..' సాంగ్ విడుదలైంది. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్లు 'నాట్ వస్తావయ్యా'ను అద్భుతంగా తెరకెక్కించారు. పాట చూస్తుంటే పార్టీ నెంబర్ లా ఉంది. ప్రోమోలో షారూఖ్ ఎనర్జీ, ఛార్మ్ అందరినీ ఆకట్టుకుంది. ఇప్పుడు సాంగ్ లో అది రెట్టింపుగా కనిపిస్తుంది. డాన్స్ మూవ్స్ ట్రెండ్ సెట్టింగ్ గా ఉన్నాయి. పాటను హిందీ, తెలుగు, తమిళ భాషల్లో మేకర్స్ విడుదల చేశారు. సాంగ్ పార్టీ వైబ్స్ తో అలరిస్తుంది. హిందీ వెర్షన్ లో 'నాట్ రామయ్యా వస్తావయ్యా' పాటకు అనిరుద్ రవిచందర్ సంగీతాన్ని అందించారు. పాటకు కుమార్ సాహిత్యాన్ని అందించారు. అనిరుద్, విశాల్ డడ్లాని, శిల్పా రావు పాటను తమదైన స్టైల్లో అద్భుతంగా ఆలపించారు. వైభవ్ మర్చంట్ పాటకు కొరియోగ్రఫీని అందించారు. తెలుగు వెర్షన్ పాటను ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ రాయగా శ్రీరామచంద్ర, రక్షిత సురేష్, అనిరుద్ పాడారు. ఇక తమిళ వెర్షన్ సాంగ్ కు వివేక్ సాహిత్యాన్ని అందించారు. అనిరుద్, శ్రీరామ్ చంద్ర, రక్షిత సురేష్ పాటను పాడారు. షారూఖ్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న 'జవాన్' చిత్రాన్ని రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీ ఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ ఈ సినిమాకు సహ నిర్మాత. సెప్టెంబర్ 7న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ అవుతుంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com